prajathapana.com
News that matters



సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద

సంపుటి :01 సంచిక: 180 ఆదివారం 27 ఆగస్ట్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-

# ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవం

**ప్రకటించిన ప్రదాని మోడీ**

**చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రాంతాన్ని శివశక్తిగా నామకరణం**



**బెంగుళూరు ఆగష్టు 26**

చంద్రయాన్-3 మిషన్‌ను అత్యంత విజయవంతంగా చేపట్టిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలను ఇవాళ ప్రధాని మోదీ కలిశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 23వ తేదీని ఇక నుంచి జాతీయ అంతరిక్ష దినోత్సవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇక చంద్రయాన్-3కి చెందిన విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రాంతాన్ని శివశక్తిగా నామకరణం చేస్తున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. బెంగుళూరులోని ఇస్రో టెలిమెట్రీ ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్వర్క్ మిషన్ కంట్రోల్ కాంప్లెక్స్‌లో శాస్త్రవేత్తలను మోదీ కలిశారు. చంద్రుడిపై చంద్రయాన్-2 జ్ఞాపకాలను వదిలి వెళ్లిన ప్రాంతాన్ని తిరంగాగా నామకరణం చేస్తున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. భారత్ సాగించిన ప్రతి ప్రయత్నానికి ఇస్రో స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. విఫలమనేది అన్నింటికీ అంతం కాదు అన్న సత్యాన్ని గుర్తు చేస్తుందన్నారు.

**జై విజ్ఞాన్... జై అనుసంధాన్ అంటూ మోడీ స్లోగన్స్**

**ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించిన ప్రధాని**

చంద్రయాన్-3 విజయం ఊపు ఇంకా తగ్గలేదు. ఏదో

02

# త్వరలో జనసేన ప్రజాకోర్టు

**కాకినాడ, ఆగస్టు 26:**



జనసేన పార్టీ ఆవిర్భవించి దశాబ్ద కాలమవుతున్నా ఇప్పటికీ క్షేత్ర స్థాయికి పార్టీ నిర్మాణం విస్తరించలేదు. పవన్ అభిమానులే జెండాలు పట్టుకొని కనిపిస్తున్నారు. పార్టీ కార్యకర్తలకు ఓ దిశా నిర్దేశమంటూ లేదు. పార్టీకంటూ ఓ కార్యక్రమమే లేదు. కాస్త ఉత్సాహంగా ఉన్న కార్యకర్తలు, నాయకులు స్థానిక ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారు. వేళ్ల మీద లెక్క పెట్టగలిగినంతమంది టీవీ చానళ్ల చర్చల్లో పాల్గొంటున్నారు. వైసీపీ నేతలు దోచుకుంటున్నారు.. దోపిడీని ఆపాలనేదే నినాదం. సీఎంగా ఒక్క అవకాశమివ్వాలని అడుగుతున్నారు. జనం సమస్యలకు పరిష్కారం చూపకుండా ఓట్లు ఎలా వేస్తారు ? పోనీ అధికారంలోకి వస్తే ఏం చేస్తారనేది కూడా చెప్పకుండా ఎలా మద్దతిస్తారంటూ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. చాలా ఏళ్లపాటు సినిమాలకే పరిమితమైన పవన్ కల్యాణ్ తొలుత అధ్వాన స్థితిలో ఉన్న రోడ్లపై ఆందోళనకు పిలుపునిచ్చారు. దీనిపై పెద్ద ఎత్తున డిజిటల్? క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రభుత్వంలో కదలిక తీసుకొచ్చారు. అనంతరం అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతులకు కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు. దీంతో ప్రభుత్వం కూడా కదిలి కొన్ని కుటుంబాలకు సాయం అందించింది. జనవాణి పేరుతో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారు. అన్యాయానికి, ప్రభుత్వ నిరాదరణకు గురైన కుటుంబాలను కలుసుకోవడం ద్వారా తానున్నాననే ఓ భరోసానిస్తున్నారు. ఇలాంటిదే తాజాగా ప్రజా కోర్టు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు

02

# తమిళనాడులో ఘోర రైలు ప్రమాదం



**చెన్నై, ఆగష్టు 26**

తమిళనాడులోని ఘోర రైలు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. శనివారం తెల్లవారుజామువ 5.15 ఒఓ గంటల సమయంలో మధురై రైల్వే స్టేషన్‌లో ఆగిఉన్న ఓ రైలుబోగీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 10 మంది దుర్మరణం చెందారు. అయితే ప్రమాదం ఎలా జరిగిందో కూడా అధికారులు తెలిపారు. అక్రమంగా రైల్లోకి తీసుకొచ్చిన సిలిండర్‌పై టీ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు దక్షిణ రైల్వే అధికారులు తెలిపారు. ఇక వివరాల్లోకి వెళ్తే ఈ ప్రైవేట్ పార్టీ కోచ్ ఆగస్టు 17న ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నుంచి తన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. అయితే శుక్రవారం రోజున నాగర్‌కొయిల్ జంక్షన్ వద్దకు రాగానే దీన్ని పునలూరు-మదుపై ఎక్స్‌ప్రెస్ రైలుకు అనుసంధానం చేశారు. నిన్ని రాత్రిపూట మదురై రైల్వేస్టేషన్ వద్ద దీన్ని వేరు చేసి స్టాబ్లింగ్ లైన్‌లో నిలిపి ఉంచారు. అయితే ఈ ప్రైవేట్ పార్టీ కోట్‌లో ప్రయాణిస్తున్నవారిలో ఒకరు రహస్యంగా గ్యాస్ సిలిండర్‌ను రైల్లోకి తీసుకొచ్చారు. ఇక శనివారం తెల్లవారుజామున దానిపై టీ చేస్తున్నారు. అలా చేస్తుండగా ఒక్కసారిగా అది పేలిపోయింది. దీంతో భారీగా మంటలు చెలరేగాయి. అలా చూస్తూ ఉండగానే బోగీ అంతటా కూడా మంటలు వేగంగా విస్తరించాయి. కొందరు ప్రయాణికులు మంటలు వ్యాప్తి చెందడాన్ని గమనించారు. వెంటనే బోగీ నుంచి కిందకి దిగిపోయారు. మరికొందరు అందులోనే చిక్కుకుపోయారు. ఈ దుర్ఘటనలో మొత్తం 10 మంది మృతి చెందారు. మరో 20 మందికి పైగా

# 8 కిలోమీటర్ల ప్రయాణించిన 'ప్రజ్ఞాన్

**బెంగళూరు, ఆగస్టు 26:**



చంద్రుడిపై రోవర్ 'ప్రజ్ఞాన్' గురించి ఇస్రో మరో అప్‌డేట్ ఇచ్చింది. అనుకున్న ప్రకారం రోవర్ ప్రయాణం కొనసాగిస్తోందని తెలిపింది. 26 కిలోల రోవర్ చంద్రుడి ఉపరితలంపై దాదాపు 8 మీటర్ల దూరాన్ని విజయవంతంగా ప్రయాణించిందని ఇస్రో తెలిపింది. రోవర్ పేలోడ్‌లు ఒఎిహా, ఒఖచీూ ఆన్ అయ్యాయని సోషల్ మీడియా ఎక్స్(ట్విటర్)లో పేర్కొంది. ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్ మాడ్యూల్, రోవర్‌లోని అన్ని పేలోడ్‌లు మెరుగ్గానే పని చేస్తున్నట్లు తెలిపింది. చంద్రయాన్ గురించి ఎప్పటికప్పుడు ఇస్రో ట్విటర్‌లో పోస్ట్ చేస్తూ అప్‌డేట్లను ఇస్తోంది. ఒఖచీూ అంటే ఆల్ఫా పార్టికల్ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్, ఒఎిహా అంటే లేజర్ ప్రేరిత బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్. ఈ పేలోడ్‌లు ల్యాండింగ్ సైట్‌కు సమీపంలోని ఎలిమెంటల్ కంపోజిషన్‌ను పొందేందుకు ఉపయోగపడతాయి. ల్యాండర్ 'విక్రమ్' నుంచి రోవర్ 'ప్రజ్ఞాన్' చంద్రుని ఉపరితలంపైకి దిగుతున్న వీడియోలను ఇస్రో విడుదల చేసింది. ల్యాండర్ ఇమేజర్ కెమెరా ద్వారా ఈ వీడియోలను చిత్రీకరించింది. మొదటి వీడియో రోవర్ ల్యాండర్ నుంచి ర్యాంప్ మీదుగా నెమ్మదిగా చంద్రుడిపైకి దిగడం చూజారడం మరియు చంద్రునిపైకి జారడం చూడవచ్చు. మరో వీడియోలో రోవర్ క్రిందికి దించేందుకు ల్యాండర్ ర్యాంప్ తెరవడం చూడొచ్చు. చంద్రుడి రహస్యాలు ఛేదించే పనిలో ఉంది చంద్రయాన్-3. జాబిల్లిపై ల్యాండ్ అయిన విక్రమ్ ల్యాండర్, అందులో నుంచి దిగి చంద్రుడి ఉపరితలంపై తిరుగుతున్న రోవర్ శాస్త్రవేత్తలకు కావాల్సిన సమాచారం చేరవేస్తున్నాయి. ఇప్పటికే చంద్రుడి ఉపరితలం ఫొటోలు, వీడియోలు కూడా పంపాయి. అయితే వాటి జీవితకాలం 14 రోజులు మాత్రమే. చంద్రుడిపై దిగిన ల్యాండర్ జాబిల్లిపై తిరుగుతున్న రోవర్ ఏ ప్రయోగాలు చేసినా ఏ ఫొటోలు, వీడియోలు తీసినా ఆ 14 రోజులే. ఏం చేసినా... అప్పుడే చేయాలి. 14 రోజులు దాటితే అంతా ప్రతికూలతే. చంద్రుడి ఉపరితలంపై ఒక రోజు అంటే భూమిపై సుమారుగా 28 రోజులతో సమానం. అంటే మన లెక్కప్రకారం 14 రోజులు చంద్రుడి ఉపరితలంపై పగలు, 14 రోజులు రాత్రి ఉంటుంది. ఈ లెక్కన ఆగస్టు 23న చంద్రుడిపై పగలు మొదలైంది. ల్యాండర్‌ను సురక్షితంగా దించాలంటే సూర్యరశ్మి అవసరం. అందుకే 23వ తేదీని సాఫ్ట్ ల్యాండ్ చేసేందుకు ఇస్రో ఎంచుకుంది. మన లెక్కన 14 రోజుల పాటు ల్యాండర్, రోవర్ చంద్రుడిపై పనిచేస్తాయి. అందుకే చంద్రుడిపై పగలు ఉండే 14 రోజులే వీటి జీవితకాలం అని ఇస్రో ప్రకటించింది. ఆ తర్వాత రాత్రి అవగానే ప్రతికూల పరిస్థితులు ఏర్పడి ల్యాండర్, రోవర్‌లోని వ్యవస్థలు పని చేయవు. ల్యాండర్ గాని, రోవర్ గాని పనిచేయడానికి.. సేకరించిన సమాచారాన్ని భూమికి పంపడానికి విద్యుత్ అవసరం. వాటికి కావాల్సిన విద్యుత్ సూర్యకాంతి నుంచి సేకరించుకుంటాయి. అందుకే చంద్రునిపై సూర్యోదయం

02



# భవిష్యత్ గ్రీన్ హైడ్రోజన్ దే

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:**

కేంద్రమంత్రి హర్‌దీప్ పురి కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్‌లో గ్రీన్ హైడ్రోజన్ వినియోగం పెరుగుతుందని, ఇదే ఈబీవశ్రీ నీట ఈబీబిబీతీవ అని వెల్లడించారు. ఢిల్లీలోని ఓ సదస్సులో పాల్గొన్న ఆయన ఇంధన వినియోగాన్ని ప్రస్తావించారు. ఇప్పటి వరకూ శిలాజ ఇంధనాలు వాడామని, ఇకపై క్రమంగా ప్రజలందరూ ఈ వాడకాన్ని తగ్గించేస్తారని అన్నారు. కట్టెల పొయ్యి, బొగ్గు కుంపట్ల నుంచి ప్రజలు ఎలాగైతే మెల్లగా గ్యాస్ సిలిండర్ల వినియోగంవైపు మళ్లారో...అదే విధంగా భవిష్యత్‌లో పెట్రోల్, డీజిల్‌ని పక్కన పెట్టి గ్రీన్ హైడ్రోజన్‌ని ఎంచుకుంటారని వివరించారు హర్‌దీప్ పురి. "ఇప్పటి నుంచి మరో 20 ఏళ్లలో ప్రజలు క్రమంగా శిలాజ ఇంధనాల వినియోగం తగ్గించేస్తారు. పెట్రోల్, డీజిల్‌కి బదులుగా గ్రీన్ హైడ్రోజన్ అందుబాటులోకి వస్తుంది. దేశీయ డిమాండ్‌కి తగ్గట్టుగా ఇది

02

## ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

చోట ఆ బజ్ కనిపిస్తోనే ఉంది. ఇంతటి గొప్ప విజయం సాధించిన టైంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశాల్లో ఉన్నారు. బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు దక్షిణాఫ్రికా వెళ్లారు. అక్కడి నుంచే ఈ విజయాన్ని ఆస్వాధించారు. వర్చువల్‌గా ఇస్రో సంబరాల్లో పాల్గొన్నారు. పపంచమే ఆశ్చర్యపోయే విజయాన్ని సొంత చేసుకున్న ఇస్రో శాస్త్రవేత్తలను నేరుగా అభినందించాలని ప్రధాని నిర్ణయించుకున్నారు. దక్షిణాఫ్రికా, గ్రీస్ పర్యటన తర్వాత తన షెడ్యూల్‌ను పూర్తి గా మార్చేశారు. నేరుగా ఢిల్లీ రాకుండా బెంగళూరులో ల్యాండ్ అయ్యారు. గ్రీస్ పర్యటన ముగించుకొని బెంగళూరు వచ్చిన ప్రధానమంత్రి మోదీకి ఘనస్వాగతం లభించింది. అక్కడ ఎయిర్‌పోర్టుల దిగిన వెంటనే స్వాగతం పలికేందుకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జై విజ్ఞాన్... జై అనుసంధాన్ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. ఇది శాస్త్రవేత్తలకు మరింత బూస్టు అవుతుందన్నారు. బెంగళూరు వచ్చిన ప్రధానమంత్రిని ఆహ్వానించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సీఎంగానీ, డిప్యూటీ సీఎంగానీ ఎవరూ రాలేదు. దీనిపై మోదీ మాట్లాడుతూ... శాస్త్రవేత్తలతో సమావేశమై వెళ్లిపోతాను కాబట్టి నేనే ముఖ్యమంత్రికి, గవర్నర్‌కు రావద్దని చెప్పాను. ప్రధానమంత్రిని ఆహ్వానించడానికి ఎందుకు వెళ్లలేదని ప్రభుత్వ వర్గాలను అడిగితే... ప్రధాని వస్తున్నట్టు తమకు ఎలాంటి ఆహ్వానం అందలేదని చెప్పుకొచ్చారు. విమానాశ్రయం నుంచి నేరుగా ఇస్రో చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శాస్త్రవేత్తలతో సమావేశమయ్యారు. బెంగళూరులో ల్యాండ్ అవుతున్న టైంలో ఓ ట్వీట్ చేశారు ప్రధాని. చంద్రయాన్ -3 విజయంతో దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన శాస్త్రవేత్తలను కలుస్తుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. స్పేస్ సెక్టార్లో మరిన్ని అద్భుతాలు సాధించి దేశాన్ని నడిపించడానికి శాస్త్రవేత్తల డెడికేషన్ డ్రైవింగ్ ఫోర్సుగా ఉంటుందన్నారు

## త్వరలో జనసేన ప్రజాకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

తెలుస్తోంది.వారాహి యాత్రల పేరుతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతోపాటు విశాఖలో పవన్ పర్యటించారు.? సభలకు పెద్ద సంఖ్యలో అభిమానులు పోటెత్తారు. ఈ సభల్లో సహజ వనరులను అధికార పార్టీ నేతలు దోచుకుంటున్నారని పవన్ దుయ్యబట్టారు. శాంతిభద్రతలు మృగ్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ విముక్త రాష్ట్రం కావాలని నినదించారు. సీఎంగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అర్థించారు. అంతవరకు బాగానే ఉంది. రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. వాటిని ఎలా పరిష్కరిస్తామనేది జనసేనాని చెప్పలేక పోయారు.రాష్ట్ర వ్యాప్తంగా 18 లక్షల మంది కౌలు రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇసుక, సిమెంటు, స్టీలు? ధరలు పెరగడంతో 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు పనుల్లేకవలసపోతున్నారు. నేతన్నల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయి. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసరాల?ధరలు సగటు ప్రజలకు భరింపశక్యం కావడం లేదు. కరెంటు, రవాణా చార్జీల మోత ఎక్కువైంది. ఓవైపు విశాఖ స్టీల్ ప్లాంటును అమ్మొద్దంటూ కార్మికులు ఆందోళన చేస్తున్నారు. వెనుకబడిన జిల్లాలకు కేంద్రం ప్యాకేజీ ఇవ్వలేదు. పోలవరం అగమ్యగోచరమైంది. విభజన హామీలు ఏమయ్యాయని కేంద్రాన్ని నిలదీసే నాయకులే కనిపించడం లేదు. మొత్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలకు పరిష్కారం చూపడంలో ప్రధాన ప్రతిపక్షాల వైఫల్యం కనిపిస్తోంది. మరి జనసేనాని లక్ష్యం ఎలా నెరవేరుతుందని విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు

## 8 కిలోమీటర్ల ప్రయాణించిన 'ప్రజ్ఞాన్

(మొదటిపేజీ తరువాయి)

అయ్యే సమయానికి ల్యాండర్‌ను ఇస్రో విజయవంతంగా ల్యాండ్ చేసింది. ల్యాండర్, రోవర్‌కు అమర్చిన సోలార్ ప్యానల్ సౌర శక్తిని స్వీకరించి విద్యుత్ శక్తిగా మార్చుకుంటాయి. ఆ శక్తి ద్వారా ల్యాండర్, రోవర్ పనిచేస్తాయి

**విక్రమ్ ల్యాండర్ మాడ్యూల్‌ను రూపొందించింది నేనే..**

**సూరత్‌కు చెందిన ఓ వ్యక్తి మీడియాకు ఇంటర్వ్యూలు**

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చంద్రయాన్-3 మిషన్ విజయవంతమైంది. ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ అయ్యింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఇస్రోకు అభినందనలు వ్యక్తమవుతున్నాయి. అయితే, సూరత్‌కు చెందిన ఓ వ్యక్తి తనను తాను ఇస్రో శాస్త్రవేత్తనని, విక్రమ్ ల్యాండర్ మాడ్యూల్‌ను రూపొందించానని చెప్పుకుంటూ మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. దీంతో రంగప్రవేశం చేసిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సూరత్ కమిషనర్ అజయ్ తోమర్ ఈ వ్యవహారంపై దర్యాప్తు నిర్వహించాలని క్రైమ్ బ్రాంచ్‌ను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. విక్రమ్ ల్యాండ్ మాడ్యూల్‌ను తానే రూపొందించానని మితుల్ త్రివేది అనే యువకుడు మీడియాకు ఇంటర్వ్యూలో ఇచ్చాడు. మూన్ మిషన్‌లో పని చేసేందుకు ఇస్రో తనను ఆహ్వానించిందని చెబుతున్నాడు.ఇస్రోలో పని చేస్తున్న సమయంలో ల్యాండర్‌లో అనేక మార్పులు చేశానని, దీని ఫలితంగానే మాడ్యూల్ విజయవంతంగా చంద్రుడిపై ల్యాండ్ అయ్యిందని పేర్కొంటున్నాడు. అయితే, ఇస్రో శాస్త్రవేత్తగా పని చేస్తున్నారా? అని ప్రశ్నించగా ఫ్రీలాన్సర్‌గా అంటూ సమాధానం ఇచ్చాడు. అయితే, తాను నాసాతో కూడా కలిసి పని చేస్తున్నట్లు పేర్కొంటుండడం గమనార్హం. అయితే, ఇస్రోతో కలిసి పనిచేసినట్లు చేస్తున్న వాదనలకు మద్దతుగా సాక్ష్యాలను చూపించడంలో సదరు యువకుడు విఫలమయ్యారు. కొన్ని మీడియా సంస్థలను తమ కార్యాలయాలకు పిలిచి.. చంద్రయాన్-3లో పని చేసినట్లుగా రుజువులు చూపించాలని కోరగా.. ఎలాంటి పత్రాలను అతను చూపించలేకపోయాడు. అయితే, పోలీసుల ప్రాథమిక విచారణలో అతను బీకాం డ్రిగీ చేసినట్లు తేలింది. మితుల్ త్రివేది ఇస్రో శాస్త్రవేత్త కాదని డీసీపీ హేతల్ పేర్కొన్నారు. క్రైమ్ బ్రాంచ్ పూర్తి విచారణ జరుపుతుందని, విచారణలో తప్పని తేలితే ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## తమిళనాడులో ఘోర రైలు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఆ బోగీలో 65 మంది ప్రయాణికులు ఉన్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా ఈ దుర్ఘటనపై రైల్వే శాఖ తీవ్రగ్భ్భాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు పది లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది. రైల్వేశాఖ చట్టాల ప్రకారం గ్యాస్ సిలిండర్లు, యాసిడ్, కిరోసిన్, స్టవ్, పెట్రోల్, టపాకాయలు, థర్మిక్ వెల్టింగ్ వంటి పేలుడు వస్తువులను వెంటబెట్టుకొని రైల్లో ప్రయాణించడం నేరం. అందుకే దక్షిణ మధ్య రైల్వే ఇలాంటి మండే/పేలుడు వస్తువులతో రైల్లో ప్రయాణాలు చేయకూడదని కోరుతోంది. కానీ కొంతమంది ఈ విషయంపై అవగాహన లేక అలాంటి వాటిని వెంటబెట్టుకోని ప్రయాణాలు చేస్తుంటారు. ఇదిలా ఉండగా ఈ రైలు ప్రమాదంలో మృతి చెందిన బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఒకరు చేసిన చిన్న తప్పు వల్ల ఇంత ఘోరంగా రైలు ప్రమాదం జరగడం అలాగే? 10 మంది వరకు చనిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

## భవిష్యత్ గ్రీన్ హైడ్రోజన్ దే

(మొదటిపేజీ తరువాయి)

సరఫరా అవుతుంది”2021లోనే ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా గ్రీన్ హైడ్రోజన్ గురించి ప్రస్తావించారు. అప్పటి నుంచి దీనిపై చర్చలు జరుగుతున్నాయి. ఇటీవలే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ...తేజస్వీ యాదవ్‌కి గ్రీన్ హైడ్రోజన్ కార్ గిఫ్ట్‌గా ఇచ్చారు. “2021లో ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా గ్రీన్ హైడ్రోజన్ గురించి ప్రస్తావించారు. చాలా మంది దీనిపై ప్రశ్నలు సంధించారు. ఎర్రకోటలో చెప్పారంటే ప్రధాని కచ్చితంగా చేసి తీరతారు. గతంలో గ్యాస్ సిలిండర్ కనెక్షన్‌లు లేనప్పుడు మహిళలు చెక్క, బొగ్గుతో పొయ్యి పెట్టుకుని చాలా ఇబ్బందులు పడ్డారు. ఉజ్వల స్కీమ్ ద్వారా ఆ కష్టాల్ని తొలగించాం. సంవత్సరానికి 9 సిలిండర్‌లు ఇచ్చేలా ప్లాన్ చేశాం. సమస్యని పరిష్కరించాం.”ఇప్పటికే చాలా మంది విద్యుత్ వాహనాలపై మొగ్గు చూపుతున్నారని చెప్పారు హర్‌దీప్ పురి. ఇదే విధంగా శిలాజ ఇంధనాలపై ఆధార పడడం తగ్గిపోయిం...గ్రీన్ హైడ్రోజన్‌తోనే వాహనాలు నడిపే రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్రోల్‌ని బయోఫ్యూయెల్స్‌తో కలిపితే ఫాజిల్ ఫ్యూయెల్స్‌పై ఆధారపడడం తగ్గుతుందని వివరించారు. ఇప్పటి వరకూ ఉన్న అధ్యయనాల ఆధారంగా చూస్తే పెట్రోల్‌ని బయో ఫ్యూయెల్‌ని 20% మేర కలిపితే వెహికిల్ పార్ట్స్‌కి ఎలాంటి ఇబ్బంది ఉండద అన్నారు.

## కుప్పంలో డెడ్ బాడీ హోమ్ డెలివరీ

**తిరుపతి, ఆగస్టు 26**

అక్రమ సంబంధాలు పచ్చటి కాపురాలను నిలువునా కూల్చేస్తున్నాయి. ప్రాణాలు తీసుకోవడంతో పాటు తీసేలా చేస్తున్నాయి. అంతేనా అనేక మందిని అనాథలుగా మారుస్తున్నాయి. వయసుతో, వావి వరసలతో సంబంధం లేకుండా కొందరు మూర్ఖులు విచ్చల విడిగా అక్రమ సంబంధాలు కొనసాగిస్తున్నారు. తాజాగా ఓ యువకుడు తనకంటే పెద్ద వయసు కలిగిన మహిళతో అక్రమ సంబంధం కొనసాగించాడు. అదే అతని పాలిట శాపంగా మారింది. ప్రాణాలు పోయేలా చేసింది.చిత్తూరు జిల్లా కుప్పంలో దారుణ ఘటన చోటు చేసుకుంది.. యువకుడు మృతదేహాన్ని ఇద్దరు మహిళలు తన ఇంటికి డోర్ డెలివరీ చేయడం ప్రస్తుతం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. కుప్పం పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు... చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం గుడి కొత్తూరు గ్రామానికి చెందిన వినోద్ బెంగళూరులో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మూడు నెలలకు ఒకసారి గ్రామానికి వచ్చి కొద్ది రోజులు పాటు తల్లిదండ్రుల వద్ద, గ్రామంలో ఉండి తిరిగి మళ్లీ బెంగళూరుకు వెళ్లిపోయేవాడు. ఈ క్రమంలో వినోద్ కు కుప్పం వాసి ఓ 53 ఏళ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. వీరిద్దరి పరిచయం కాస్తా అక్రమ సంబంధంకు దారి తీసింది. వినోద్ కి పెళ్లి కాకపోవడంతో తరచుగా కుప్పం వచ్చి ఆ మహిళతో ఎంజాయ్ చేసేవాడు. అయితే ఈ విషయం కాస్తా ఆ మహిళ భర్తకు, బంధువులకు తెలిసింది. దీంతో ఆగ్రహించిన మహిళ బంధువులు వినోద్ కు వార్నింగ్ ఇచ్చారు. కానీ వినోద్ వారి మాటలను లెక్క చేయకుండా తరచూ కుప్పం వచ్చి ఆమెతో అక్రమ సంబంధం కొనసాగించేవాడు యథావిధిగా నాలుగు గంటల సమయంలో గుడికొత్తూరు గ్రామంలో ఉన్న వినోద్ కు ఒక ఫోన్ కాల్ వచ్చింది. దీంతో వినోద్ ఇంటి నుంచి కుప్పంకు బయలుదేరాడు. కుప్పంలోని ప్యాలెస్ రోడ్ లో ఉన్న ఓ లాడ్జిలో ఓ గదిని బుక్ చేసుకున్నాడు. ఆ తర్వాత ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ శుక్రవారం ఉదయం ఇద్దరు మహిళలు వినోద్ కి ఆరోగ్యం బాగోలేదంటూ ఓ ప్రైవేటు అంబులెన్స్ లో లాడ్జి నుంచి కుప్పంలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించడంతో వినోద్ మృతదేహాన్ని ఇద్దరు మహిళలు ఓ ప్రైవేట్ అంబులెన్స్ లో గుడికొత్తూరు గ్రామం అంతా తిరిగారు. ఇలా కొంతసేపటికి వినోద్ మృతదేహాన్ని తన ఇంటి వద్ద వదిలిపెట్టి అక్కడ నుంచి పరారయ్యారు. అయితే విగత జీవిల ఇంటి ముందు పడి ఉన్న వినోద్ మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు. స్థానికుల సమాచారం మేరకు కుప్పం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి వినోద్ మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఆ ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వినోద్ మృతదేహంకు పోస్టుమార్టం నిర్వహించిన వైద్యులు గురువారం 6 గంటల ప్రాంతంలో వినోద్ మృతి చెందినట్లు ధృవీకరించారు. అయితే వినోద్ ది హత్య లేక అనారోగ్య కారణాలు ఏమైనా ఉన్నాయనే విషయం తెలియాల్సి ఉంది. ఈ కేసులో మరిన్ని విషయాలు పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

## పోలీస్ వ్యవస్థ మార్గదర్శనంగా ఉండాలి

**న్యూఢిల్లీ, ఆగస్టు 26**

పాత క్రిమినల్ చట్టాలను సవరిస్తూ .. కొత్త క్రిమినల్ చట్టాలు పార్లమెంటులో ఆమోదం పొందిన విషయం తెలిసిందే. ఇకపై కొత్త క్రిమినల్ చట్టాలనే అమలు చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పోలీసు అధికారులతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమావేశం నిర్వహించారు. కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై అవగాహన కల్పించడంతోపాటు.. పకడ్బందీగా అమలు చేయాలని పోలీసు అధికారులను హోం మంత్రి ఆదేశించారు. రెండు రోజుల పాటు పోలీసు ఉన్నతాధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్న కొత్త క్రిమినల్ చట్టాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్ర హోం మంత్రి పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అవసరాలకు అనుగుణంగా వాడుకోవాలని సూచించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) బిల్లు, 2023, భారతీయ నగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) బిల్లు 2023, భారతీయ సక్ష (బీఎస్) బిల్లు 2023 వరుసగా భారతీయ శిక్షాస్మృతి, 1860, క్రిమినల్ ప్రొసీజర్ చట్టం, 1898 మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872 స్థానంలో మూడు కొత్త కోడ్లు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి.పార్లమెంటులో కొత్త క్రిమినల్ చట్టాలను ఆమోదించినందున క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. దీని కోసం సిద్ధంగా ఉండాలని పోలీసు సూచించారు. దేశంలోని పోలీసు ఉన్నతాధికారులతో ఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగిన నేషనల్ సెక్యూరిటీ స్ట్రాటజీ కాన్ఫరెన్స్ ముగింపు సమావేశంలో అమిత్ షా శనివారం మాట్లాడారు. మూడు క్రిమినల్ కోడ్లు క్రిమినల్ జస్టిస్ వ్యవస్థను పునరుద్ధరిస్తాయని, వ్యవస్థ భవిష్యత్తు డిమాండ్లను తీర్చడానికి సాంకేతిక ఆధారిత(ఏఐ) పోలీసింగ్ ను ప్రవేశపెట్టడానికి కొత్త చొరవలను సూచిస్తాయని మంత్రి చెప్పారు. దేశవ్యాప్తంగా 750 మందికి పైగా పోలీసు అధికారులు భౌతికంగా.. వర్చువల్ పద్ధతుల్లో ఈ సదస్సులో పాల్గొన్నారు. పౌరులకు సకాలంలో న్యాయం అందించాల్సిన అవసరాన్ని, వారి రాజ్యాంగపరమైన హక్కులకు హామీ ఇచ్చే వ్యవస్థను నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. . దేశ అంతర్గత భద్రతా సమస్యలను ఎదుర్కోవడంలో పోలీసులు తమ విధానంలో కొన్ని మార్చుకోవాలని కేంద్రమంత్రి సూచించారు. పోలీసింగ్ లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడాన్ని నొక్కిచెప్పిన అమిత్ షా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో సాంకేతిక పురోగతిని ప్రస్తావించారు. ఏఐ ను ఒక అవకాశంగా ఆయన అభివర్ణించారు. కృత్రిమ మేధను తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడం నేర్చుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. రాబోయే 25 ఏళ్లలో ఇతర దేశాలకు చెందిన వారు భారత్ నుంచి నేర్చుకునేలా ఇండియన్ పోలీసు వ్యవస్థ ఆదర్శంగా ఉండాలని పోలీసులకు సూచించారు.

## సెప్టెంబర్ 18 శ్రీనివాససేతు ప్రారంభం

**- టీటీడీ చైర్మన్ భూమనసేతు తుదిదశ పనులు ముమ్మరం**

**- మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత**

**తిరుపతి**

తిరుపతి నగరంలో చేపట్టిన ప్రతీష్టాత్మక శ్రీనివాస సేతు అన్ని పనులను పూర్తి చేసుకొని సెప్టెంబర్ 18న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడుతుందని టీటీడీ చైర్మన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న శ్రీనివాస సేతు తుది దశ పనుల్లో భాగంగా మిగిలిన మూడు గెడ్డెర్లను అమర్చే ప్రకియకు టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత శనివారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీటీడి చైర్మెన్ మాట్లాడుతూ ప్రతీష్టాత్మకంగా తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీనివాస సేతు పనుల్లో భాగంగా మూడు దశల్లో పూర్తి చేసిన శ్రీనివాససేతును ప్రజలకి ఇప్పటికే అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, తుది దశ పనులను మరో



ఇరవై రోజుల్లో పూర్తి చేసి, మొత్తం శ్రీనివాస సేతును ప్రజలకు అందిస్తామని టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేసారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ చివరగా మూడు సెగ్మెంట్లు అమర్చితే పనులు పూర్తి అవుతాయని, ఆ పనులకు నేడు పూజలు నిర్వహించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే మొదటి, రెండవ, మూడవ దశ పనులు పూర్తి అవడం, వాటిపై వాహనాలను కూడా అనుమతించడం జరిగిందన్నారు. టీటీడీ భాగస్వామ్యంతో తిరుపతి స్మార్ట్ సిటీ శ్రీనివాస సేతు పనులను పూర్తి చేస్తున్నదన్నారు. శ్రీనివాససేతు చివరి దశ పనులు పూర్తి చేయడంతో తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య చాలా వరకు తగ్గుతుందన్నారు. ఇటు నగర ప్రజలకు, అటు స్వామి దర్శనానికి వచ్చే యాత్రికులు ప్రయాణించేందుకు శ్రీనివాస సేతు ఎంతో సౌకర్యవంతంగా మారుతుందని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, టీటీడీ ఎస్.ఈ నాగేశ్వరరావు, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, ఆప్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, ట్రాఫిక్ డి.ఎస్.పి నరసప్ప పాల్గొన్నారు.

# జలాశయంలో మృతదేహం.

**చిత్తూరు జిల్లా...పెనుమూరు.**

పెనుమూరు మండలంలోని ఎన్టీఆర్ జలాశయంలో తేలుతున్న మహిళ మృతదేహం లభ్యం.
మృతురాలు పాకాల మండలం, తలారి వారి పల్లికి చెందిన శైలజ( 35 )గా పోలీసులు గుర్తింపు.
స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం . మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలింపు.
మృతురాలు బంధువులకు సమాచారం అందజేసిన పోలీసులు.
ఆత్మహత్యకు గల కారణాలు బంధువులు వెల్లడిస్తే గాని తెలియదు అంటున్న పెనుమూరు ఎస్సై అనిల్ కుమార్.

## కంద్ర ప్రభుత్వం కేటాయించిన పంచాయతీ నిధులను ఇతర పథకాలకు మళ్లించడం సరైన పద్ధతి కాదు

చిత్తూర్ కేంద్ర ప్రభుత్వం కేటాయించిన పంచాయతీ నిధులను ఇతర పథకాలకు మళ్లించడం సరైన పద్ధతి కాదని పంచాయతీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రకాష్ యాదవ్ పంచాయతీ ఛాంబర్స్ జిల్లా అధ్యక్షులు ధనజయ యాదవ్
తెలిపారు. శనివారం చిత్తూరు నగరంలోని గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలు వేసి అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన సీఎం జగన్ నగరి పర్యటన సందర్భంగా సీఎంను కలసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు వెలిగించారు. కేంద్ర 8,664 కోట్లు పంచాయితీ రాజ్ కు నిధులు ఇస్తే వాటిని దారి మళ్ళించడం ఇతర పథకాలకు కేటాయించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ సమస్య పైన పలు పోరాటాలు ధర్నాలు చేసామని, కేంద్ర మంత్రులను కలసి విన్నవించామని ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. నగరికి వస్తున్న సీఎం జగన్ ను కలవనున్నట్లు వెల్లడించారు . తమ సమస్యలకు ఒక పరిష్కార మార్గం చూపిన తర్వాతే సంక్షేమ పథకం బటన్నొక్కాలని నొక్కి వక్కనించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు

# వలంటీర్లు వర్సెస్ కుటుంబ సారథులు

**నెల్లూరు, ఆగస్టు26 :**

ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైఎస్సార్సీపీ నియమించిన వలంటీర్ల పై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. వలంటీర్ల ద్వారా ప్రజల డేటాను దొంగిలిస్తున్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ కూడా వలంటీర్లపై అనేక ఆరోపణలు గుప్పిస్తుంది.ఇక భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరి సైతం ఓట్ల తొలగింపునకు వలంటీర్లను ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు.వచ్చే ఎన్నికల్లో వలంటీర్ల ను వాడుకుని ప్రభుత్వం ప్రయోజనం పొందాలని చూస్తోందని ప్రతిపక్ష పార్టీల ప్రధాన విమర్శ. అయితే కేవలం సంక్షేమ పథకాల అమలుకు మాత్రమే వలంటీర్ వ్యవస్థను వినియోగిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతుంది.పెన్షన్ల పంపిణీ మొదలు అన్ని పథకాలు వలంటీర్ల వల్లనే సక్రమంగా అందిస్తున్నామనేది ప్రభుత్వ వాదన.. ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్ నియామకం ద్వారా ఇంటింటికీ ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించగలుగుతుంది.దీనికి అడ్డుకట్ట వేయాలని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నా సాధ్య పడటం లేదు. దీంతో అధికార వైఎస్సార్సీపీ కి చెక్ పెట్టేందుకు వలంటీర్ల తరహాలో కుటుంబ సారథులను నియమిస్తుంది తెలుగుదేశం పార్టీ.. వీరి ద్వారా ఇంటింటికీ పార్టీని తీసుకెళ్లే ప్రణాళికలు రూపొందిస్తోంది.గతంలో అధికారం లో ఉన్న సమయంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసిన టీడీపీ?ఈసారి కుటుంబ సారథులను నియమిస్తుంది.వచ్చే ఎన్నికలకు వెళ్లేందుకు తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయుధంగా మలచుకుంటుంది వైఎస్సార్సీపీ.. ప్రతి గడపకూ పథకలు తీసుకెళ్లడం లో వలంటీర్ల ది కీలక పాత్ర.ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్ ఉండటంతో ప్రభుత్వానికి కూడా పథకాల అమలు ఈజీ అయింది.మొత్తం రెండున్నర లక్షల మంది వలంటీర్ల ను వైసీపీ ప్రభుత్వం నియమించుకుంటున్నది అందుకే తెలుగుదేశం పార్టీ కూడా ఇదే తరహాలో ముందుకెళు ంది.నియజకవర్గాలు, మండలలాలు, గ్రామాలు, పట్టణాల్లో పార్టీలో ఆక్టివ్ గా ఉండే కార్యకర్తల ను కుటుంబ సారథులు గా నియమిస్తుంది. గతంలోనే పార్టీ అధినేత చంద్రబాబు ఈ నియామకాలు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తాజాగా పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మరోసారి సర్కులర్ ఇచ్చారు.సెప్టెంబర్ రెండో తేదీ నాటికి నియామకాలు పూర్తి చేయాలని సూచించారు..వలంటీర్ల మాదిరిగా తమకూ ఒక ప్రైవేట్ వ్యవస్థ ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది తెలుగుదేశం పార్టీ.తెలుగుదేశం కుటుంబ సారథులు నియామకం బాధ్యతలను అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జీలకి అప్పగించారు.ఇప్పటికే నియామక ప్రక్రియ అన్ని నియోజకవర్గాల్లో కొనసాగుతుంది పార్టీలో చురుకుగా ఉండే కార్యకర్తలను కుటుంబ సారథులు గా నియమిస్తారు.సుమారు 6 లక్షల మంది నియామకం చేయాల్సి ఉంటుంది. అయితే కనీస వేతనం లేకుండా నియమించాలంటే అనుకున్న స్థాయిలో పని చేస్తారా అనే అనుమానం కూడా పార్టీలో నెలకొంది.కుటుంబ సారథులు ప్రతి ఇంటికి వెళ్లడం,వారి సమస్యలు తెలుసుకోవడం, వాటిని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్ళాల్సి ఉంటుంది.తెలుగుదేశం పార్టీ లక్ష్యాలు, అధికారంలోకి వస్తే ఏం చేస్తారు వంటి అన్ని అంశాలు ప్రతి ఇంటికి తీసుకెళ్లే బాధ్యత అప్పగిస్తారు.దీనిద్వారా ఆయా కుటుంబాల్లో పార్టీ మీద ఉన్న అభిప్రాయం తెలుసుకోవడం,వారి నుంచి సలహాలు తీసుకోవడం కూడా చేస్తారు. ఇలా ప్రజల సమస్యలు, అభిప్రాయాలు తీసుకుని దానికి తగ్గట్టుగా పార్టీ ముందుకెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తారు.కుటుంబ సారథుల ఎంపికను సెప్టెంబర్ 2 నాటికి పూర్తి చేసి వీలైనంత త్వరగా ప్రజల్లోకి వెళ్లేలా టీడీపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.మొత్తానికి వలంటీర్ల తో పాటు ఇకపై కుటుంబ సారథులు కూడా గడప గడప కూ రానున్నారు.అయితే టీడీపీ ప్లాన్ ఎంతమేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# విశ్వమాత మదర్ థెరిస్సా జయంతి వేడుకలు.

**గుత్తి ( ప్రజా తపన )ఆగష్టు 26**

పట్టణంలో ఫుట్బాల్ మైదాన ప్రాంగణం లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల భవనము నందు శనివారం114వ మదర్ తెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కుళ్లాయి బాబు, విజయలక్ష్మి మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ విశ్వమాత నోబెల్ శాంతి అవార్డు గ్రహీత మదర్ థెరిస్సా యుగోస్లేవియా దేశంలో జన్మించి, రోమన్ క్రైస్తవ క్యాథలిక్ మతానికి చెందిన క్రీస్తు దూతగా, ప్రజా సేవకురాలిగా భారతదేశానికి వచ్చి పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో కలకత్తా మహానగరంలో మురికి వాడల నడుమ నలిగిపోతున్న పేద ప్రజల పెన్నిధి గా హక్కున చేర్చుకుని, ఎంతోమంది అనాధలను తమ ట్రస్టు




ద్వారా పెంచి పోషించింది, అదేవిధంగా కుష్టి రోగి వ్యాధిగ్రస్తులను దగ్గరకు తీసి వారికి తగు చికిత్స చేసి వారి నుండి రోగాలను దూరం చేసిన మహనీయురాలు, మహా మనిషి, మహిళా మూర్తి అని ఆమె జీవిత చరిత్రను వివరిస్తూ కంట తడి పెట్టారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు నారాయణ శెట్టి, ఫక్రుద్దీన్, శామ్యూల్, లక్ష్మీనారాయణ రెడ్డి, అబు బాకర్, తదితరులు పాల్గొన్నారు

# ప్యాపిలి సి ఐ గా సుధాకర్ రెడ్డి..

**ప్యాపిలి( ప్రజా తపన ) ఆగస్టు 26**

పట్టణానికి నూతన సిఐగా సుధాకర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పట్టణానికి చెందిన ప్రముఖులు హుసేనాపురం సొసైటీ చైర్మన్ అలీబాబా, గార్లదిన్నె రామసుబ్బయ్య, మెట్టుపల్లి విష్ణు నూతన సీఐ సుధాకర్ రెడ్డి కి స్వాగతం పలుకుతూ శాలువా పూలమాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# గన్నవరంపై వైసీపీ హైకమాండ్ దృష్టి

**విజయవాడ, ఆగస్టు 26 :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గన్నవరం అసెంబ్లీపై మరోసారి ఫోకస్ పెట్టింది.. గత ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచిన వల్లభనేని వంశీమోహన్.. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీకి గుడ్‌బై చెప్పారు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు.. దీంతో.. ఆ ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన యార్లగడ్డ వెంకట్రావు, అప్పటికే ఉన్న దుట్టా రామచంద్ర రావు. ఇలా వైసీపీలో అంతర్గత విభేదాలు కొన్నిసార్లు బహిర్గతం అయ్యాయి.. అలా గన్నవరం పాలిటిక్స్ ఎప్పటికప్పుడు గరంగరంగానే మారిపోయాయి.. ఇక, ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో.. వైసీపీ టికెట్ ఆశించిన యార్లగడ్డ.. పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. దీంతో.. గన్నవరంపై ప్రత్యేకంగా దృష్టిసారించింది వైసీపీ హైకమాండ్.గన్నవరం సెగ్మెంట్ పై ఫోకస్‌పెట్టిన వైసీపీ.. నష్ట నివారణ కసరత్తు ప్రారంభించింది.. అందులో భాగంగా.. ఎంపీ బాలశౌరిని రంగంలోకి దించింది.. ఆయన రేపు గన్నవరం వైసీపీ నేత దుట్టా రామచంద్ర రావుతో ప్రత్యేకంగా సమావేశంకానున్నారు.. గన్నవరం టికెట్ ఆశించిన యార్లగడ్డ వెంకట్రావ్ టీడీపీలో చేరటంతో.. నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులపై దృష్టిసారించిన పార్టీ హైకమాండ్.. ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో విబేధిస్తున్న దుట్టా వర్గాన్ని ఆయనకు దగ్గర చేసే విధంగా పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో దుట్టా రామచంద్రరావుతో ఎంపీ బాలశౌరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, వచ్చే ఎన్నికల్లో వైనాట్ 175 అంటూ ముందుకు సాగుతోంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. వివిధ నియోజకవర్గాల నేతలతో సమావేశాలు నిర్వహించిన పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. మనమంతా కలిసి పనిచేస్తే అది పెద్ద సమస్యే కాదని తెలిపిన విషయం విదితమే.

**ఇక మైలవరంలోనూ పంచాయితీ**

45 రోజుల అమెరికా టూర్ తర్వాత తిరిగొచ్చిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.. మైలవరం నియోజకవర్గంలోకి అడుగు పెట్టీ పెట్టగానే.. లోకల్‌గా తనను ఇబ్బందిపెట్టే వారికి వార్నింగ్స్ ఇవ్వడం మొదలుపెట్టారు. వైసీపీలో ఎమ్మెల్యే వర్సెస్ మంత్రి జోగి రమేష్‌గా వ్యవహారం నడుస్తున్నందున ఆ వార్నింగ్స్ అన్నీ.. మంత్రిని ఉద్దేశించేనన్నది లోకల్ టాక్. ఇద్దరి మధ్య సోషల్ మీడియాలో సైతం వార్ ఓ రేంజ్‌లో జరుగుతోంది. మంత్రి జోగి తీరుతో విసిగిపోయిన వసంత గతంలో గడప గడపకు కార్యక్రమాన్ని వదిలేసి హైదరబాద్ వెళ్ళిపోయారట. సీఎం జగన్ స్వయంగా జోక్యం చేసుకుని పంచాయితీ చేసినా.. మేటర్ మళ్ళీ మొదటికే వచ్చిందంటున్నారు.2019 ఎన్నికల సమయంలో ఒకసారి అమెరికా వెళ్తే.. ఎన్నికలలో ఓడిపోయి వెళ్లినట్టు దుష్ప్రచారం చేశారని, మళ్ళీ ఇప్పుడు వెళ్తే.. ఈసారి సీటు ఇవ్వరని చెప్పడంతో అలిగి వెళ్ళినట్టు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడుతోందట వసంత వర్గం. అందుకే.. ఈసారి వచ్చీ రాగానే.. జోగి వర్గానికి వార్నింగ్ ఇచ్చారంటున్నారు ఎమ్మెల్యే అనుచరులు. పార్టీలో కొందరు వర్గాలను పెంచి పోషిస్తున్నారని, పదవులు వచ్చే వరకు నక్కవినయాలు ప్రదర్శించి.. ఇప్పుడు వెన్నుపోటు పొడుస్తున్నారని కామెంట్ చేశారు వసంత. పార్టీ తనకు టికెట్ ఇస్తే పోటీ చేస్తానని, లేకుంటే వ్యాపారాలు చేసుకుంటానని ఆయన చేసిన కామెంట్స్ నియోజకవర్గంలో హాట్ టాపిక్ అయ్యాయి. ఇక్కడేం జరుగుతోందో అధిష్టానానికి తెలుసని, ఇకపై ఇక్కడి విషయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళే ఉద్దేశ్యం కూడా తనకు లేదంటూ క్లారిటీ ఇచ్చేశారు ఎమ్మెల్యే. కావాలని వర్గాలను కొందరు పెంచి పోషిస్తున్నారని, ఎప్పుడు కుదురుతుందా సీటు లాగేద్దామా అన్న ధ్యాస తప్ప వేరే పనే లేనట్టుగా ప్రవర్తించేవారి గురించి ఆలోచించడం కూడా అనవసరమని అన్నారు వసంత కృష్ణప్రసాద్. ఇవన్నీ మంత్రి జోగి రమేష్‌ను ఉద్దేశించి చేసినవేనన్నది నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచారం.ఎమ్మెల్యే వసంత అమెరికా టూర్ లో ఉన్న సమయంలోనే మైలవరం టికెట్ జోగి రమేష్‌కు ఇవ్వాలని వైసీపీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్టు పోస్టింగ్స్ సోషల్ మీడియాలో తెగ తిరిగేశాయి. అదంతా జోగి వర్గం పనే అన్నది వసంత మనుషుల ఆరోపణ. దీంతో అమెరికా టూర్ నుంచి వచ్చీరాగానే జోగి వర్గం టార్గెట్ గా విమర్శలు చేస్తూనే ఇకపై అధిష్టానం దగ్గర ఈ విషయంపై పంచాయితీ పెట్టే ఉద్దేశ్యం లేదంటూ ఖరాకండీగా చెప్పటం ద్వారా.. తాను ఈ విషయంలో విసిగిపోయాననే సంకేతాలను ఇచ్చారంటున్నారు.

# వైసీపీలో కొత్త జిల్లాల అధ్యక్షులు

**విజయవాడ, ఆగస్టు 26 :**

ఏపీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు సమాయత్తమవుతున్నారా..? పార్టీని మరింత పటిష్టం చేయాలని అనుకుంటూ ఉన్నారా..? ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే నిజమేనని అనిపిస్తూ ఉంది. ఎందుకంటే వైసీపీలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా జిల్లాలకు కొత్త అధ్యక్షులను సీఎం జగన్ నియమించారు. కొన్ని జిల్లాల్లో పాత వారినే కొనసాగించగా కొన్ని జిల్లాల్లో కొత్తవారికి అవకాశం ఇచ్చారు.
తిరుపతి: నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి
విజయనగరం: మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), జడ్పీ చైర్మన్ వెస్ట్ గోదావరి: చెరుకువాడ శ్రీరంగనాథరాజు (ఎమ్మెల్యే) వైఎస్సార్: కె. సురేశ్ బాబు (మేయర్) అల్లూరి సీతారామరాజు: కొట్టగుల్లి భాగ్యలక్ష్మి (ఎమ్మెల్యే) అనకాపల్లి: బొడ్డేట ప్రసాద్ అనంతపురం: పైలా నరసింహయ్య అన్నమయ్య: గడికోట శ్రీకాంత్ రెడ్డి (ఎమ్మెల్యే) బాపట్ల: మోపిదేవి వెంకటరమణ (ఎంపీ) చిత్తూరు: భరత్ (ఎమ్మెల్సీ) కోనసీమ: పొన్నాడ వెంకట సతీష్ కుమార్ (ఎమ్మెల్యే) ఈస్ట్ గోదావరి: జక్కంపూడి రాజా (ఎమ్మెల్యే) ఏలూరు: ఆళ్ల నాని (ఎమ్మెల్యే) గుంటూరు: డొక్కా మాణిక్య వరప్రసాద్ కాకినాడ: కురసాల కన్నబాబు (ఎమ్మెల్యే) కృష్ణా: పేర్ని నాని (ఎమ్మెల్యే) కర్నూలు: వై బాలనాగిరెడ్డి (ఎమ్మెల్యే) నంద్యాల: కాటసాని రాంభూపాల్ రెడ్డి (ఎమ్మెల్యే) ఎన్టీఆర్ జిల్లా: వెల్లంపల్లి శ్రీనివాస్ (ఎమ్మెల్యే) పల్నాడు జిల్లా: పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (ఎమ్మెల్యే) పార్వతీపురం మన్యం: శత్రుచర్ల పరీక్షిత్ రాజు ప్రకాశం: జంకె వెంకటరెడ్డి నెల్లూరు: వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి (ఎంపీ) సత్యసాయి: ఎం శంకరనారాయణ (ఎమ్మెల్యే) శ్రీకాకుళం: ధర్మాన కృష్ణదాస్ (ఎమ్మెల్యే)

## బీజేపికిపార్టీ సీనియర్ నేత మామిడి భీంరెడ్డి రాజీనామా

**హైదరాబాద్ ఆగష్టు 26**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని పెంజర్ల గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మామిడి భీంరెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేశారు. మామిడి భీంరెడ్డి పార్టీకి విధేయుడుగా గత 40 ఏళ్ళుగా సేవలు అందిస్తూ వస్తున్నారు. భారతీయ జనతా పార్టీ అంటే ఆయనకు ఎనలేని అభిమానం. కొత్తూరు మండల జడ్పిటిసిగా భారతీయ జనతా పార్టీ నుండి ఆయన రెండు పర్యాయాలు పోటీ చేసి ఓడిపోయారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గత 40 ఏళ్లలో ఆయన అనేక కార్యక్రమాలను నిర్వహించారు. పార్టీ పటిష్టత కోసం పార్టీ అభివృద్ధి కోసం ఆయన ఒకప్పుడు కంకణ బద్ధులై ఉండేవారు. రాష్ట్రస్థాయి పరిచయాల నుండి జాతీయస్థాయిలో కూడా ఆయనకు అనేక గుర్తింపు ఉండేది.

# రజనీ వర్సెస్ విజయసాయిరెడ్డి

**గుంటూరు, ఆగస్టు 26:**

విజయసాయిరెడ్డికి తత్వం బోధపడే పరిస్థితి వచ్చింది. వైసీపీ కీలక నాయకుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి పల్నాడు, బాపట్ల, ఒంగోలు జిల్లాల బాధ్యతలను ఆ పార్టీ సీఎం వైయస్ జగన్ కట్టబెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో పల్నాడు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా విజయసాయిరెడ్డి పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజినీ చేస్తున్న పవర్ పాలిటిక్స్ అర్థమై షాక్ అయ్యారని ఆ పార్టీ శ్రేణులే చెబుతున్నాయి. దీంతో మంత్రి విడదల రజినీకి విజయసాయి గట్టిగానే క్లాస్ పీకారని పార్టీ శ్రేణులు అంటున్నాయి. చిలకలూరిపేట నియోజకవర్గం.. గ్రూప్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని... దీంతో పార్టీ శ్రేణుల్లో తీవ్ర గందరగోళం నెలకొందటూ ఇప్పటికే ఐ ప్యాక్ ఇచ్చిన నివేదికతో.. విజయసాయిరెడ్డి రంగంలోకి దిగి.. సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఆ సమీక్షా సమావేశాల సందర్భంగా మినిష్టర్ రజినీ పవర్ పాలిటిక్స్‌పై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో విజయసాయిరెడ్డి తీవ్ర అసహనానికి గురయ్యారని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. విడదల రజినీ మంత్రి పదవి చేపట్టిన తర్వాత.. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అన్నీ తానై వ్యవహరిస్తున్నారనీ, నరసరావు పేట ఎంపీ, వైసీపీ నాయకుడు లావు కృష్ణదేవరాయులుని సైతం ఆమె లెక్క చేయకుండా.. వ్యవహరిస్తున్నారనీ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లాలో ఎక్కడ ఏ ప్రభుత్వ కార్యక్రమం జరిగినా.. ఎంపీ కృష్ణదేవరాయులకు ప్రోటోకాల్ ఉండడం లేదని.. అలాగే నరసరావు పేట లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని చిలకలూరిపేట కాన్స్టిట్యు యెన్సీలో స్థానిక ఎంపీగా లావు



కృష్ణదేవరాయలు పర్యటించాలంటే.. మంత్రి రజనీ అండ్ కో అనుమతి మస్ట్ అండ్ షుడ్‌గా ఉండాలన్నట్లుగా పరిస్థితి మారిపోయిందంటున్నారు. దీంతో సదరు ఎంపీ చిలకలూరిపేట అసెంబ్లీ పరిధిలో పర్యటించడం దాదాపుగా మానేశార చెబుతున్నారు.రజినీ పవర్ పాలిటిక్స్‌పై గతంలోనే తాడేపల్లి ప్యాలెస్‌లోని పార్టీ పెద్దలకు ఆయన ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోకపోవడంతో ఎంపీ లావు కృష్ణదేవరాయులు హర్ట్ అయ్యారనీ, పార్టీ మారే యోచన చేస్తున్నారనీ కూడా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రానున్న రోజుల్లో ఆయన సైకిల్ ఎక్కి గుంటూరు లోక్‌సభ స్థానం నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగేందుకు ప్రయత్నాలు చేసుకొంటున్నట్లు రాజకీయ వర్గాలలో ఓ చర్చ నడుస్తోంది. గుంటూరు ప్రస్తుత తెలుగుదేశంఎంపీ గల్లా జయదేవ్.. రానున్న ఎన్నికల్లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా బరిలోకి దిగనున్న నేపథ్యంలో గుంటూరులో టీడీపీ ఎంపీ అభ్యర్థి పోటీ చేసే విషయంపై లావు కృష్ణదేవరాయులు దృష్టిపెట్టారన్న చర్చ ఉమ్మడి గుంటూరు జిల్లాలో సాగుతోంది. ఈ నేపథ్యలోనే మంత్రి రజనీపై విజయసాయి ఆగ్రహం వ్యక్తం చేశారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై మంత్రి రజనీ కఠినంగా వ్యవహరిస్తున్నారని.. అంతేకానీ పార్టీకి ఎలాంటి చేటు తీసుకు రావడం లేదని.... అలాంటి ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేయడమేమిటంటూ రజనీ అనుచరులు విజయసాయిపై కారాలూ, మిరియాలూ నూరుతున్నారని పార్టీ శ్రేణులే అంటున్నాయి. పల్నాడు జిల్లాలో వైసీపీ బలోపేతం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న పై ఎన్నికల వేళ విజయసాయి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని రజనీ వర్గీయులు ఆరోపిస్తున్నారు. దీంతో ఎన్నికల ముంగిట రజనీ వర్సెస్ విజయసాయిగా గుంటూరు వైసీపీ రాజకీయం రంజుగా మారిందన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

# రైలు బోగీల్లో ఘోర అగ్నిప్రమాదం

## నలుగురి మృతి



**మధురై**
తమిళనాడు రాష్ట్రంలోని మధురై రైల్వే స్టేషన్ లో రైలు బోగీల్లో శనివారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం జరిగింది. మధురై రైల్వే స్టేషన్కు సమీపంలో ఆగి ఉన్న ఆధ్యాత్మిక పర్యాటక రైలు బోగీల్లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో నలుగురు మరణించారు. రైలు ఐఆర్సీటీసీ నిర్వహిస్తున్న తీర్థయాత్రల స్పెషల్ గా లక్నో నుంచి రామేశ్వరం వెళుతోంది. ప్రయాణికులు తీసుకువచ్చిన గ్యాస్ సిలిండర్ లో ప్రమాదం వాటిల్లిందని రైల్వే అధికారులు, పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటరనలో దాదాపు ఇరవై మందికి గాయాలయ్యాయని సమాచారం. క్షతగాత్రులను స్థానిక రాజాజీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయని వైద్యుల సమాచారం.

# ఆర్టీసీ బస్సు, లారీ ఢీ..

## ప్రయాణికులకు గాయాలు

**ఏలూరు**

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం పులివాగు వంతెన దగ్గర శనివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొనడంతో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. శనివారం కావడంతో జంగారెడ్డిగుడెం డిపో నుండి ప్రయాణికులతో వాడపల్లి వెంకటేశ్వర స్వామి గుడికి బస్సు వెళుతుండగా ఘటన జరిగింది. గాయపడిన వారిని కోయిలగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిని ప్రథమ చికిత్స అనంతరం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి 108 ద్వారా తరలించారు.

# తాగు నీటికోసం మహిళల ధర్నా

**మడకశిర**
మాకు తాగు నీరు ఇవ్వండి అంటూ మహిళలు రోడ్డు పై ధర్నాకు దిగారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం చౌటుపల్లి గ్రామంలో చాలా రోజుల నుంచి నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పలుమార్లు నీరు, విద్యుత్ దీపాల సౌకర్యం సరిగా లేదని చౌటిపల్లి వాసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఏమాత్రం అధికారులు పట్టించుకోకపోవడంతో మహిళలు విసుగు చెందారు. శనివారం ఉదయం ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో ధర్నా చేసారు.

# యూనివర్సిటీ నిర్మాణాలు ఆపాలి

**విశాఖపట్నం**
తర్లువాడ కొండపై నిర్మించబోతున్న ప్రైవేటు యూనివర్సిటీ పనులను ఆపాలని స్వామీజీలు నిరసనకు దిగారు. కొండపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహా రెడ్డి కి చెందిన ప్రైవేటు యూనివర్సిటీ నిర్మాణాన్ని సహించబోమంటూ హెచ్చరించారు. శనివారం నాడు ఆ స్థలంలో సాధు పరిషత్ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి స్వామిజీలు సామూహిక మౌన వ్రతాలు చేసారు.

# సైబర్ ముఠా అరెస్టు

**విశాఖపట్నం**


సైబర్ నేరగాళ్ల మోసాలకు విశాఖ పోలీ సులు అడ్డుకట్ట వేశారు. టాస్క్ గేమ్స్ పేరిట ప్రలోభాలకు గురిచేసి మోసాల కు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు చేశారు. దీనిపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ మీడియాకు వివరాలు తెలిపారు. ఈ కేసుకు సంబం ధించి ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశామని చెప్పారు. టాస్క్ గేమ్స్ పేరు తో ఈ సంవత్సరం 9 కోట్లకు పైగా కాజేశారని వెల్లడించారు. నిందితులకు మలేషియా నుంచి ఆదేశాలు అందు తున్నట్టు గుర్తించామని పేర్కొన్నారు. టాస్క్ గేమ్స్ పేరుతో మోసం చేస్తున్న ట్టు తమకు ఫిర్యాదులు అందాయనీ రివ్యూ రాస్తే 150 ఇస్తామని తొలుత వల విసురుతారనీ అనంతరం వారిని టెలిగ్రామ్ గ్రూప్ లోకి తీసుకెళ్లి పెద్ద టాస్క్ ల పేరుతో మరింత ప్రలోభపెట్టి 2 వేలతో మొదలుపెట్టి లక్షల రూపా యలు కట్టించుకుంటారనీ సేకరించిన డబ్బును బిట్ కాయిన్ల రూపంలోకి మార్చుకుంటున్నారని వివరించారు.

# ప్రత్యర్థులను బేరీజు వేసుకుంటున్న గులాబీ

**హైదరాబాద్, ఆగస్టు 26:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ రెడీ అవుతున్నాయి. ఏ ఏ నియోజకవర్గాల్లో ఎవరు పోటీ చేస్తారో బీఆర్ఎస్ పార్టీ ప్రకటించేసింది. టికెట్ దక్కని నేతలను దారిలోకి తెచ్చుకునేందుకు బుజ్జగించేందుకు ప్రయత్నిస్తోంది. పార్టీ సీనియర్ నేతలను రంగంలోకి దించింది. టికెట్ దక్కని నేతలకు నామినేటేడ్ పోస్టుల్లో పెద్దపీట వేస్తామని హామీలు ఇస్తోంది. పార్టీ గెలుపు కోసం పని చేయాలని సూచిస్తోంది. కొందరు నేతలు బుజ్జగింపులతో మెత్తబడినా మరికొందరు అలకవీడటం లేదు. టికెట్ దక్కిన బీఆర్ఎస్ నేతలు కొత్త లెక్కలు వేసుకుం టున్నారు. కాంగ్రెస్, బీజేపీ నుంచి ఎవరు బరిలోకి దిగుతారని ఆరా తీస్తున్నారు. వారి సామాజిక వర్గాలు ఏంటి ?ఎన్ని కోట్లు ఖర్చు చేయగలరు ? బలహీనతలు, బలాలను తెలుసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీల నుంచి టికెట్ ఆశిస్తున్న వారి వివరాలు తెప్పించుకుంటున్నారు. సన్నిహితులు, పార్టీ నేతల ద్వారా ప్రత్యర్థుల బ్యాక్ గ్రౌండ్ కనుక్కుంటున్నారు. వారి సామాజిక వర్గానికి ఎన్ని ఓట్లు ఉన్నాయి. ఏ ఏ గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీలు బలంగా ఉన్నాయి ? అన్న అంశాలపై దృష్టి సారించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తమ పార్టీ తరపున పోటీ చేసే వారిని ప్రకటించకపోయినా బీఆర్ఎస్ మాత్రం ప్రతి అంశంలోనూ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. కీడెంచి మేలు ఎంచాలన్న టార్గెట్ తో పని చేస్తున్నారు. గులాబీ బాస్ ఎన్నో ఆశలతో టికెట్ కేటాయించారని గెలిచి తీరాలన్న వ్యూహాలతో నేతలు ప్రచారం షురూ చేసేశారు. కాంగ్రెస్ క్యాండేట్ ను ఎలా ఇరుకున పెట్టాలి. బీజేపీని ఎలా దారిలోకి తెచ్చుకోవాలన్న అంశాలతో ఎజెండాను రెడీ చేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రచారంలోకి రాకముందే ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు కసరత్తు మొదలు పెట్టేశారు. గ్రామాల వారీగా పార్టీ నేతలను పిలిపించుకొని ప్రత్యర్థి ఓట్ల శాతాన్ని తెలుసుకుంటున్నారు. ఫలానా అభ్యర్థికి టికెట్ ఇస్తే ఏం చేయాలి. గత ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ కు వచ్చిన ఓట్లు ఎన్ని వంటి వివరాలను బీఆర్ఎస్ క్యాండేట్లు సేకరిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఫిక్సయిన తర్వాత దూకుడుగా వ్యవహరించాలని బీఆర్ఎస్ నేతలు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఓటర్లకు ఇప్పటి నుంచే తాయిలాలు ప్రకటించేస్తున్నారు. కుల సంఘాలు ,ఉద్యోగ సంఘాలతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ బలహీనంగా ఉన్న గ్రామాలపై నేతలు కాన్సన్ట్రేట్ చేశారు. ప్రత్యర్థి పార్టీల సెకండ్ క్యాడర్ ను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వారికి ఏం కావాలో అన్ని చేసేస్తామని హామీలు ఇస్తున్నారు. నగదుతో పాటు కావాల్సిన పనులు చేసి పెడుతున్నారు. ఫ్యూచర్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నారు

# పాలేరు నుంచే పోటీ...

**ఖమ్మం, ఆగస్టు 26:**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తుమ్మల నాగేశ్వరరావు తన రాజకీయ భవిష్యత్తుపై కార్యాచరణను ప్రకటించారు. భారీ వాహన శ్రేణి నడుమ అభిమానులు, కార్యకర్తలతో ర్యాలీగా ఆయన ఖమ్మం చేరుకున్న సంగతి తెలిసిందే. ఖమ్మం జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం వద్దమాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభిమానులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి సుమారు వెయ్యి కార్లు, 2 వేల బైక్‌లతో ఖమ్మం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావు కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వచ్చే తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయాలని తాను నిర్ణయించుకున్నట్లుగా తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం తన జీవితం మొత్తం అంకితం చేశానని అన్నారు. ఈ ఎన్నికలు తనకు పెద్దగా అవసరం లేదని.. తన రాజకీయం పదవి కోసం కాదని అన్నారు. తన జిల్లా ప్రజల కోసమే అని అన్నారు. ఖమ్మం జిల్లా వాసుల రాజకీయ రుణం తీర్చుకోలేనిదని అన్నారు. తాను ఏనాడూ ఎవరి ముందు తలవంచబోనని, అలాంటి పరిస్థితి వస్తే తన తల నరుక్కుంటానని అన్నారు. గోదావరి జలాలతో ప్రజల పాదాలు కడిగేందుకు ఎమ్మెల్యేగా గెలుస్తానని అన్నారు. కొంత మంది పరాన్నభుక్కులు కొన్ని ఎత్తులు వేయొచ్చని అన్నారు. "గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే జిల్లాతో రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవాలనుకున్నా. ఒక నేను రాజకీయాలలో ఉండబోనని సీఎం కేసీఆర్ కు కూడా చెప్పాను. కానీ, మీ ఆందోళన, అభిమానం చూశాక మనసు మార్చుకున్నాను. నాగలి దున్నుకునే నన్ను ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా చేశారు. గత మూడు ప్రభుత్వాలలో నాకు అవకాశం ఇచ్చారు. నాకు కష్టం వచ్చినప్పుడు నన్ను కాపాడారు. అందుకే మీ కోసమే ఎన్నికల్లో నిలబడుతున్నా. నన్ను బీఆర్ఎస్ అధిష్ఠానం తప్పించిందని కొందరు శు నకానందం పొందుతున్నారు. నేను ఎవరినీ నిందించను. నా శిరస్సు నరుక్కుంటా తప్ప.. నా కోసం ఎవరూ తలవంచొద్దు. నేను ఎక్కడా తలవంచేది లేదు. నన్ను మీ గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తారనే మీ ముందుకు వస్తున్నా" అని తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. అయితే తన స్పందనలో ఎక్కడా బీఆర్ఎస్ పైన గానీ, కేసీఆర్‌పైగానీ తుమ్మల అసంతృప్తి వ్యక్తం చేయలేదు. పార్టీ మారతారనే అంశంపై ఊహాగానాలు ఉన్నందున దానిపై కూడా ఏమీ మాట్లాడలేదు. కనీసం ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే అంశంపై కూడా స్పష్టత ఇవ్వలేదు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ 115 స్థానాలు ప్రకటించగా అందులో తుమ్మల నాగేశ్వరావు పేరు లేని సంగతి తెలిసిందే. దీంతో తుమ్మల నాగేశ్వరరావు అనుచరులు భగ్గుమన్నారు. పార్టీ మారాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా పాలేరు నుంచి తుమ్మలను పోటీ చేయించాలని ఆయన అనుచరులు పట్టుదలతో ఉన్నారు. అయితే, తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ.. తన తండ్రి పాలేరు నుంచే పోటీ చేస్తారని చెప్పారు. మరోవైపు, బీఆర్ఎస్ పార్టీ పాలేరు టికెట్ ను సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన కందాలకు కేటాయించింది. దీంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారని కూడా ఊహాగానాలు ఉన్నాయి.

# పరకాలలో బీజేపీ పాగకు యత్నం

## బరిలోకి డాక్టర్ కాళీ ప్రసాద్ ?

**వరంగల్**
బీజేపీ కి పట్టనున్న పరకాలలో పాగా వేసేందుకు ఈటల రాజేందర్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన ఈటల రాజేందర్ సమీప నియోజకవర్గం పరకాలపై ప్రత్యేకంగా నజర్ పెట్టారు. వచ్చే ఎన్నికల్లో పరకాల బిజేపిని గెలిపించి తన పంతం నేగించుకోవలనే ప్రయత్నంలో ఉన్నారు. గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ కు చెందిన చల్లా ధర్మారెడ్డికి చెక్ పెట్టేందుకు సరికొత్త అభ్యర్థిని బరిలోకి దింపేందుకు కసరత్తు చేస్తున్నారు. అందులో బాగంగానే ప్రముఖ డాక్టర్ కాళిప్రసాద్ కు కాషాయ కండువా కప్పే పనిలో నిమగ్నమయ్యారు.
ఓల్లాకు చెక్ పెట్టేలా బిజేపిలో చేరుతున్న డాక్టర్ కాళీప్రసాద్ పరకాల నియోజకవర్గానికి సుపరిచితులు. స్థానికుడైన కాళీప్రసాద్ వైద్యవృత్తితో వ్యక్తిగతంగా ప్రజల నోట్లో నాలుకలా ఉన్నారు. ఈటలకు సన్నిహితంగా ఉంటే కాళీప్రసాద్ బిజేపిలో చేరడంతో పార్టీకి కలిసిరావడంతోపాటు ఈటల పంతం నెగ్గించుకున్నట్లవుతుందని ప్రచారం సాగుతుంది. హుజురాబాద్ ఉపఎన్నిక సమయంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈటల ఓటమికోసం విశ్వప్రయత్నాలు చేశారనే ప్రచారం ఉంది. దానికి రివేంజ్ గా ఈటల బిసి బిడ్డ అయిన డాక్టర్ కాళీప్రసాద్ ను బిజేపిలోకి అహ్వానించి బరిలోకి దింపుతున్నట్లు రాజకీయంగా చర్చ సాగుతుంది.
తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి సైతం కాళీప్రసాద్ రాకను స్వాగతిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థి అయిన చల్లాను ఎదుర్కొనేందుకు కాళీప్రసాద్ కు సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధమయ్యారు. కాళీప్రసాద్ రాకతో పరకాల నియోజకవర్గంలో బీజేపీకి మరింత బలం చేకూరడంతోపాటు గెలుపు దీమా సైతం వ్యక్తం చేస్తున్నారు రాజకీయ విశ్లేషకులు. పరకాల పట్టణంలో బీజేపీకి మంచి పట్టు ఉండడంతోపాటు బడుగుబలహీనవర్గాల ఓట్లు ఎక్కువగా ఉండడంతో కలిసి వస్తుందని కాళీప్రసాద్ బావిస్తున్నారు. మున్నూరుకాపు అయిన కాళీప్రసాద్ కు కొండా సురేఖ-మురళీ దంపతుల సహకారం సైతం అందుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. కొండ దంపతులకు రాజకీయ ప్రత్యర్థి అయిన చల్లాను ఒడించేందుకు డాక్టర్ కాళీప్రసాద్ కు సహకారం ఉంటుందని రాజకీయంగా చర్చసాగుతుంది. పరకాల నియోజక వర్గంలో పరకాల, నడికూడ, ఆత్మకూరు, సంగెం, దామెర మండలాలు ఉండగా మొత్తం ఓటర్లు 2లక్షల 11వేల 660 మంది ఉన్నారు. అందులో ప్రధానంగా బీసీ సామాజికవర్గాలకు చెందిన ఓట్లు సుమారు 54 నుంచి 60శాతం ఉన్నాయి. ముదిరాజ్ సామాజికవర్గం ఓట్లు 31వేలు, మున్నూరు కాపుల ఓట్లు 32వేలు, గౌడ సామాజికవర్గానికి 25వేలు, యాదవులకు 22వేలు, పద్మశాలీలకు 15వేలకు పైగా ఓటు బ్యాంకు ఉంది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్గా ఉన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాటకు ముదిరాజ్ సామాజికవర్గం కట్టుబడి ఉంటుందని, అదే సమయంలో సొంత సామాజిక వర్గమైన మున్నూరుకాపుల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందన్న నమ్మకంతో డాక్టర్ కాళీప్రసాద్ ఉన్నారు. ఇవన్నీ.లెక్కలు వేసుకున్న ప్రముఖ డాక్టర్ గుర్తింపు ఉన్న కాళీప్రసాద్ ప్రత్యక్ష రాజకీయాల్లో అడుగుపెడుతున్నారు. ఆయన బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఖరారు అయింది. ఈనెల 27న ఖమ్మం లో జరిగే బహిరంగ సభలో డాక్టర్ కాళీప్రసాద్ కమలదళంతో చేరునున్నారు.. ఆమిత్ షా అర్వర్యంలో కమలం కండువా కప్పుకోనున్నారయనతెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి బీజేపీలో చేరడంతో పరకాల నియోజకవర్గ బీజేపీకి చాలా వరకు బలం చేకూరింది. ఈ క్రమంలోనే ప్రముఖ వైద్యుడు కాళీప్రసాద్ కూడా బీజేపీలో చేరుతుండడంతో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావంతో బిజెపి శ్రేణులు ఉన్నాయి

# మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

**మెదక్**
గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఘటన మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి బైపాస్ వద్ద శనివారం ఉదయం చోటుచేసుకుంది.
కామారెడ్డి జిల్లా రాజంపేట గ్రామానికి చెందిన కాసం శంకర్ (63) హైదరాబాద్ వైపు తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై వెళు ండగా వెనక నుండి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మండల పరిధిలోని రెడ్డిపల్లి శివారులోని 44వ జాతీయ రహదారి బ్రిడ్జి దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు..

# పూణేలో డ్రగ్ మాఫియా గుట్టు రట్టు

## ఐదుగురు నిందితుల అరెస్టు

**ముంబాయి**
మహారాష్ట్రలోని పూణేలో భారీ ఎత్తున మాదక ద్రవ్యం పట్టుపడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ (డిఆర్ఐ ) దాడుల్లో ఐదుగురు నిందితులు దొరికిపోయారు. ఈ దాడులు శుక్రవారం రాత్రి జరిగాయి. నిందితులనుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.51 కోట్లు వుంటుంది. దాదాపు 101 కేజీల మెథాక్వాలోన్ను డీఆర్ఐ సీజ్ చేసింది. నిందితులు డ్రగ్స్ తో సహ హైదరాబాద్ నుంచి పుణే కు వెళు తున్నప్పుడు డిఆర్ఐ కు సమాచారం అందింది. నిందితుల్లో తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానాకు చెందినవారు వున్నారు. పట్టుబడ్డ నిందితులు డ్రగ్సు వివిధ రాష్ట్రాలలో విక్రయిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. తెలంగాణలో డ్రగ్స్ తయారీ కేంద్రం వున్నట్లు అధికారులు గుర్తించారు.

# ఎమ్మెల్యే మైనంపల్లి ఇంట్లో కార్యకర్తల భేటీ

**మేడ్చల్**
మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దూలపల్లి లోనీ తన నివాసంలో ముఖ్య అనుచరులతో కార్యకర్తలతో శనివారం కీలక భేటీ నిర్వహించారు. ఈ భేటీకి భారీగా నేతలు, కార్యకర్తలు అయన ఇంటికి చేరుకున్నారు. తన కొడుకు రోహిత్ కి మెదక్ టికెట్ ఇవ్వకపోవడంతో మంత్రి హరీష్ రావు పై మైనంపల్లి తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. మైనంపల్లి వ్యాఖ్యల పై పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. ఈ నేపథ్యంలో మైనంపల్లి తన నివాసంలో మల్కాజ్గిరి నియోజవర్గంలోని కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ లు కార్యకర్తలతో భేటీ కావడం చర్చనీయాంశమయింది.

# తాగుబోటు సీఐ వీరంగం

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. తాగుబోతు సిఐ శ్రీనివాస్ వీరంగం సృష్టించాడు. కారు నడుపుతూ రాజీవ్ రహదారిపై రోడ్డుపై బోయినపల్లి మార్కెట్ కి వెళ్తున్న కూరగాయల లోడ్ ను ఢీకొట్టాడు. ఘటనలో లోడ్ డ్రైవర్ శ్రీధర్ తీవ్రంగా గాయపడ్డాడు. మంత్రి గంగుల కమలాకర్ కాన్వాయ్ తో సిఐ వచ్చినట్లు బాధితులు అంటున్నారు. సిఐ కారు ముందు భాగం దెబ్బతిన్నది. కారును బోలారం పోలీసు స్టేషన్ కు తరలించారు. సిఐ శ్రీనివాస్ కు బ్రీత్ అనలైజర్ లో పరీక్షిస్తే 210 రావడం జరిగింది

# అదుపు తప్పిన కారు..ముగ్గురు

## విద్యార్దులకు గాయాలు

**విజయవాడ**
బి ఆర్ టి ఎస్ రోడ్ లో కారు బీభత్సం సృష్టించింది. బి ఆర్ టి ఎస్ రోడ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం దగ్గర కారు అతీ వేగంగా బ్యారికెడ్ లను ఢీకోట్టి డివైడర్ మీద కు దూసుకుని వెళ్ళింది. ఘటనలో ముగ్గురు విద్యార్థులకు గాయాలు అయ్యాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, కారు డైవర్ ను పట్టుకుని పోలీసులకు అప్పుజెప్పారు.

# ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదు

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు

**వినుకొండ**
వినుకొండలో వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు ప్రభుత్వ భూముల్ని ఆక్రమించారనే ఫిర్యా దుపై ఏపీ హైకోర్టు స్పందించింది. బొల్లా బ్రహ్మనాయు డు స్వాధీనంలో ఉన్న 175 ఎకరాల ప్రభుత్వ భూమిపై విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది. అధికార పార్టీ ఎమ్మెల్యే భూ ఆక్రమణలకు పాల్పడ్డారని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పల్నాడు జిల్లా వినుకొం డలో 175 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆక్రమించారంటూ బ్రాహ్మణపల్లికి చెందిన కీర్తిపాటి వెంకటేశ్వర్లు హైకోర్టులో ప్రజాప్రయో జన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారిం చిన చీఫ్ జస్టిస్ ఠాకూర్, జస్టిస్ శేషసాయిల ధర్మాస నం కీలక ఆదేశాలు జారీ చేసింది. పిటిషనర్ వాదన లతో ఏకీభవించిన ధర్మాసనం ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అయితే దీనిపై ఎమ్మెల్యే స్పందించారు. తను ఎలాంటి ఆక్రమణలకు పాల్పడ లేదని చెప్పారు.

# అప్పట్లో వైసీపీ- ఇప్పుడు టీడీపీ

**విజయవాడ, ఆగస్టు 26:**

ఏపీ రాజకీయాల్లో సరిగ్గా ఐదేళ్ల కిందటి సీన్ మళ్లీ రిపీట్ అవుతోంది. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ ప్రధాన ప్రతిపక్షం టీడీపీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించించనుంది. మరోవైపు టీడీపీనే అక్రమాలకు పాల్పడిందని ఫిర్యాదు చేసేందుకు వైసీపీ రెడీ అవుతోంది.ఏపీ రాజకీయాలకు ఢిల్లీ వేదిక కాబోతుంది. గత కొద్ది రోజులుగా ఏపీ రాజకీయాల్లో వేడుకల్లో వేడి పుట్టిస్తోన్న ఓట్ల తొలగింపు వ్యవహారంపై పోటాపోటీగా ఫిర్యాదులు చేసేందుకు టీడీపీ, వైసీపీలు రెడీ అవుతున్నాయి. వాలంటీర్ల సాయంతో టీడీపీ అనుకూల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తూ గత కొద్ది నెలలుగా టీడీపీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో పలుమార్లు ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించింది. అనంతపురం జిల్లా ఉరవకొండలో 2021-22లో వేల సంఖ్యలో ఓట్లను తొలగించారని ఆరోపిస్తూ పిఏసి ఛైర్మన్ పయ్యావుల కేశవ్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారు. ఈసీ విచారణలో ఓట్ల తొలగింపు నిజమేనని తేలడంతో ఇద్దరు జడ్పీ సీఈఓలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.మరోవైపు ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన ఓట్ల జాబితాలను పరిశీలించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లను చేపట్టాలని ఈసీ నిర్ణయించింది. 2023 జనవరి నుంచి తొలగించిన ప్రతి ఓటును పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టింది. అన్ని జిల్లాల్లో ర్యాండమ్‌గా ఓట్ల తనిఖీలు చేస్తోంది.2018లో వైసీపీ సైతం ఇదే పద్ధతిలో ఆందోళన వ్యక్తం చేసింది. ఎంపీ విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సంఘానికి పదేపదే ఫిర్యాదులు చేసింది. ఓటర్ల జాబితాలో నాడు అధికారంలో ఉన్న టీడీపీ అక్రమాలకు పాల్పడిందని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేయడంతో ఈసీ చర్యలు తీసుకుంది. సేవామిత్ర, బ్లూ ఫ్రాగ్ వంటి యాప్‌ల సాయంతో టీడీపీ నేతలు వైసీపీ అనుకూల ఓట్లను తొలగించిందని ఆరోపించారు.వైసీపీ చేసిన ఆందోళనలు ఫిర్యాదుల నేపథ్యంలో 2019 సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందు ఎన్నికల సంఘం కీలక చర్యలు చేపట్టింది. 2018 చివర్లో ఎన్నికల సంఘం తరపున ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన ఎన్నికల అధికారిగా విధుల్లో ఉన్న ఆర్పీ సిసోడియాను విధుల నుంచి తప్పించింది. ఆయన స్థానంలో ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో ఉన్న గోపాల కృష్ణ ద్వివేదిని ఎన్నికల ప్రధాన అధికారిగా నియమించింది. ఆ తర్వాత కొద్ది నెలలకు ఐఏఎస్ అధికారులు సుజాతరావు, వివేక్ యాదవ్, మార్కండేయులను అదనపు కమిషనర్లుగా నియమించింది.ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవహారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడంతో అప్పట్లో అధికారంలో ఉన్న టీడీపీ ఉక్కిరిబిక్కిరైంది. 2019 జనవరి నుంచి సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతకు ఈసీ రెడీ కావడంతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈసీ పరిదిలోకి వెళ్లిపోయింది. కేంద్రం నుంచి నిరంతర పర్యవేక్షణ కొనసాగడంతో టీడీపీ ప్రభుత్వం గుక్కతిప్పుకోలేక పోయింది.ఎన్నికల కోడ్ వచ్చాక టీడీపీ ప్రభుత్వాన్ని ఎన్నికల సంఘం పూర్తిగా పక్కన పెట్టేసింది. అప్పట్లో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పాలనా యంత్రాంగం మొత్తం ఈసీ చెప్పుచేతల్లోనే ఉండాలని ఆదేశించింది. ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడడానికి కొద్ది రోజుల ముందు సచివాలయంలో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించడానికి కూడా ఈసీ అనుమతించలేదు. దీనిపై పెద్ద ఎత్తున రగడ జరిగింది.ప్రభుత్వ అధినేతగా తనను పనిచేయనివ్వాలని చంద్రబాబు పోరాడాల్సి వచ్చింది. దానిని ఈసీ నిబంధనలు ఒప్పుకోవని తేల్చి చెప్పింది. చివరకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని సచివాలయంలోకి చంద్రబాబును సీఈఓ ద్వివేది అనుమతించారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబుకు అదే చివరి సమావేశం అయ్యింది.అప్పట్లో ఎన్నికల సంఘం తరపున ఏపీలో విధులు నిర్వహించిన ద్వివేది తర్వాత కాలంలో పంచాయితీ రాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి అయ్యారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ఆయన హయంలోనే ఏర్పాటు చేశారు. పంచాయితీ రాజ్ శాఖతో పాటు గనుల శాఖకు మూడున్నరేళ్ల పాటు ప్రిన్సిపల్ సెక్రటరీగా వ్యవహరించారు. మరో అధికారి వివేక్ యాదవ్‌కు కొన్నాళ్లు గుంటూరు కలెక్టర్‌గా పనిచేశాక సిఆర్‌డిఏతో పాటు బేవరేజీస్ కార్పొరేషన్ బాధ్యతలు అప్పగించారు.

2019లో అధికారం కోల్పోయిన టీడీపీకి 2024లో తన వంతు వచ్చింది. ఓటర్ల జాబితాలో వైసీపీ అక్రమాలకు పాల్పడిందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. ఎన్నికలు జరిగే నాటికి ప్రభుత్వం ఈసీ చెప్పు చేతల్లోకి వెళిపోతోంది. మరోవైపు ఎన్నికల సంఘం కఠినంగా లేకపోతే తాము నష్టపోతామని టీడీపీ భావిస్తోంది. ప్రస్తుతం ఏపీలో తమ ఫిర్యాదులపై ఈసీ సరిగా స్పందించడం లేదని ఆ పార్టీ భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో టీడీపీ ఓట్లను తొలగించడంపై ఈసీని ఆశ్రయించాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ నెల 28న ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.చంద్రబాబు ఫిర్యాదు తర్వాత ఏపీలో 2018 నాటి పరిస్థితులు రిపీట్ అవుతాయా లేదా అనే ఉత్కంఠ అందరిలో నెలకొంది. టీడీపీ చేసిన ఫిర్యాదులపై సరైన చర్యలు తీసుకోలేదని కేంద్ర ఎన్నికల సంఘం భావిస్తే మళ్లీ ఎన్నికల విధుల్లో ఉన్న కీలక అధికారులపై చర్యలు తీసుకోవచ్చు. ప్రస్తుతం సీఈఓగా ఉన్న ముఖేష్ కుమార్ కొద్ది నెలల క్రితం బాధ్యతలు చేపట్టారు. టీడీపీ డిమాండ్ ఏమిటనే దానిలో స్పష్టత రావాల్సి ఉంది.మరోవైపు టీడీపీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో వైసీపీ కూడా అలర్ట్ అయ్యింది. టీడీపీకి ఈసీ అపాయింట్‌మెంట్ ఇచ్చిన రోజే వైసీపీకి కూడా అపాయింట్‌మెంట్ లభించింది. ఓటర్ల జాబితాలో అక్రమాలకు టీడీపీనే కారణమని ఆరోపిస్తూ ఆ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనుంది.

అప్పట్లో ఓటర్ల జాబితాలో లోపాలు ఇలా?.

2014 సార్వత్రిక ఎన్నికల నాటికి ఏపీలో ఓటర్ల సంఖ?య 3,67,60,880

2018 సెప్టెంబర్ 1 నాటికి ఏపీలో ఓటర్ల సంఖ్య 3,51,95,260

2014 నుంచి 2018 మధ్య వేర్వేరు సర్వేలలో 15,65,620 ఓట్ల తొలగింపు

2019 జనవరి 11న దేశవ్యాప్త తుది ఓటర్ల జాబితా ప్రకటించే నాటికి ఏపీలో ఓటర్ల సంఖ్య 3,69, 33,091

జనవరి 11 తర్వాత 24,12,626 ఓట్లు కొత్తగా జాబితాలో చేర్పు....

2014తో పోలిస్తే 2019లో రాష్ట్రంలో పెరిగిన ఓట్లు 25,50,457

2014-18 మధ్య ఓటర్ల జాబితా నుంచి తొలగించినవి 15,65,620+

2014-2018 మధ్య కొత్తగా చేరిన ఓట్లు 25,85,037

2018సెప్టెంబర్1 తర్వాత కొత్తగా చేరిన ఓట్లు... 41,50,457

2014-18 మధ్య కాలంలో ఓ పార్టీ అనుకూల ఓట్లను పెద్ద ఎత్తున తొలగించారని ఈసీ ప్రాథమికంగా అభిప్రాయపడింది. చివరి నిమిషంలో మేలుకొన్న మరో పార్టీ ఇబ్బడి ముబ్బడిగా దరఖాస్తులు సమర్పించి జనాన్ని కంగారు పెట్టించింది. దీంతో జనం జాబితాలను పరిశీలించుకుని లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకున్నారు.అదే సమయంలో ఈసీ ప్రత్యేక డ్రైవ్‌తో చాలా నియోజక వర్గాల్లో కొత్తగా పెరిగిన ఓటర్ల సంఖ్య చాలా నియోజక వర్గాల్లో అభ్యర్థుల జాతకాలు మార్చేసింది. ఒకే మనిషికి వేర్వేరు చోట ఓటు ఉండటం వల్లే పెద్దగా సమస్య రాదని ఈసీ భావించింది. ఒక మనిషి ఒక చోట మాత్రమే ఓటు వేయగలడు కాబట్టి సమస్య తలెత్తదని అప్పట్లో ఎన్నికల సంఘం భావించింది.దీనికి తోడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజు ఎన్నికలు జరుగుతాయి కాబట్టి పెద్దగా సమస్య రాదని అలాంటి వారు కూడా లక్షన్నరకు మించరని ఈసీ 2019లో వివరణ ఇచ్చింది.

# తిరుపతి అడవుల్లో 40 చిరుతలు

**తిరుపతి, ఆగస్టు 26:**

తిరుమల నడకమార్గంలో భక్తులు గుంపులుగా వెళ్లాలని అధికారులు సూచించారు. కోవిడ్ సమయంలో చిరుతల సంతతి గణనీయంగా పెరిగింది. తిరుమల పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం 40కు పైగానే చిరుతలు సంఖ్య ఉన్నట్టు అటవీ శాఖ అధికారులు అంచనాకు వచ్చారు. చిరుతలతో పాటుగా, ఎలుగుబంటుల సంచారం టీటీడీని కలవర పాటుకు గురి చేస్తుంది. లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో రెండు రోజుల క్రితం ఓ ఏలుగుబంటికి మత్తు మందు ఇచ్చి బంధించేందుకు అటవీ శాఖ అధికారులు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. దట్టమైన చెట్లతో నిండిన శేషాచల అటవీ ప్రాంతం ఎన్నో వన్యప్రాణులు, వన్యమృగాలకు ఆవాస స్థలం. నడక మార్గంలో భక్తులు వాటితో ఫోటోలు దిగేందుకు ఎక్కువ ఉత్సాహం చూపిస్తుంటారు. ఈ క్రమంలో వాటి కోసం చిరుతలు వస్తున్నట్లు టీటీడీ అటవీశాఖ అధికారులు గుర్తించారు. అటవీ ప్రాంతంలో నీటి కొరత ఉండడంతో వన్యమృగాలు దాహార్తిని తీర్చుకునేందుకు నుంచి బయటకు వస్తున్నట్లు అటవీ శాఖ నిపుణులు చెబుతున్నారు. నడక మార్గాలకు దూరంగా అటవీ ప్రాంతంలో చెక్ డ్యాంలను ఏర్పాటు చేయడం ద్వారా వన్యమృగాలు అక్కడే ఉండే సంచరించే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు తిరుమల కాలినడక మార్గాల్లో భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. నడక మార్గాల్లో వన్యమృగాల కదలికలను గుర్తించేందుకు 300 ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం 100 మంది సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారని తెలిపారు. నడక మార్గం పరిసర ప్రాంతాల్లో చిరుత, ఎలుగు బంటి తిరుగుతున్నాయని భక్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మెట్ల మార్గంలో భక్తులు గుంపులు గుంపులుగా వెళ్లాలని ఆయన సూచించారు. టీటీడీ నుంచి సంపూర్ణ సహకారం అందుతుందని తెలిపారు. వరుసగా వన్య ప్రాణుల దాడులతో నడక మార్గంలో భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. పట్టుకున్న రెండు చిరుతల్లో లక్షితపై దాడి చేసిన చిరుతను డీఎన్‌ఏ రిపోర్ట్ ద్వారా గుర్తించాల్సి ఉందని తెలిపారు. కంచె ఏర్పాటుపై భారత వన్య సంరక్షణ విభాగం అనుమతుల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. జూలై నుంచి సెప్టెంబర్ వరకు జంతువుల సంపర్కం సమయం.. అందువల్ల చిరుతల కదలికలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ ఎక్కువ అవ్వడం వల్ల చిరుతల సంచారం పెరిగిందని వస్తున్న ఆరోపణలను నాగేశ్వరరావు ఖండించారు.మోకాళ్ల మెట్టు, నరసింహస్వామి ఆలయం ఆవరణలో ట్రంక్ లైజింగ్ ఎక్విప్మెంట్ సిద్ధంగా పెట్టుకున్నామని, మెట్ల మార్గంలో వంద మంది గ్రూప్‌లుగా వెళ్లాలని కోరారు ఏడోవ మైలు వద్ద ఒక చిరుత, ఎలుగు బంటి మాత్రమే ఉన్నట్టు కెమెరా ట్రాప్ ద్వారా తెలుస్తోందని, వైల్డ్ లైఫ్ ఇండియా వారి గైడ్ లైన్స్ ప్రకారం కంచె ఏర్పాటుపై నిర్ణయం ఉంటుందని, మహారాష్ట్ర నుంచి కొన్ని బోనులు తీసుకు వచ్చి వాటిని కొన్ని రీమోడల్ చేస్తున్నట్లు చెప్పారు. తిరుమల నడక మార్గాల్లో అటవీ జంతువుల సంచారం పెరిగింది. చిరుతలు, ఎలుగుబంట్ల సంచారంతో భక్తుల్లో ఆందోళన నెలకొంది. కొన్నిసార్లు భక్తులపై దాడి చేశాయి. గత జూన్ 22న ఆదోనికి చెందిన కౌశిక్ చిరుత దాడిలో గాయపడ్డాడు. తాజాగా ఆగస్టు 12న నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెంకు చెందిన చిన్నారి లక్షిత చిరుత దాడిలో మృతి చెందింది. ఈ నేపథ్యంలో అలిపిరి నడక మార్గంలోని ఏడవ మైలు నుంచి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు హై అలెర్ట్ జోన్‌గా ప్రకటించి ఈ ప్రాంతంలో భద్రతా సిబ్బందిని నియమించింది. తిరుమలలో ఆపరేషన్ చిరుతను టీటీడీ అటవీశాఖ అధికారులు కొనసాగిస్తూనే ఉన్నారు. టీటీడీ, అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో చిరుత సంచారంతో పాటుగా, ఎలుగుబంటి, అడవికుక్కల కదలికలను గుర్తించారు. అంతేకాకుండా తిరుమల లోని స్పెషల్ టైపు కాటేజ్ వద్ద ఏలుగుబంటి కదలికలు ట్రాప్ కెమెరాలలో రికార్డు కావడంతో అప్రమత్తమైన అధికారులు స్థానికులను అప్రమత్తం చేయడంతో పాటుగా, ఆ ప్రదేశంలో ట్రాప్ కేజెస్‌ను ఏర్పాటు చేశారు. అలిపిరి నడక మార్గంలో చిరుత కదలికలను గుర్తించిన ప్రదేశాల్లో దాదాపు పది ట్రాప్ కేజెస్‌ను అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు.


# తల్లి శవంతో చర్చి దగ్గర నిరీక్షణ

**అదిలాబాద్, ఆగస్టు 26:**

మతం మనిషిని ఓ ట్రాన్స్ లోకి తీసుకెళ్తుంది. మత బోధనలు మెదడుపై ఎంతటి ప్రభావాన్ని చూపిస్తాయో అంచనా వేయడం కష్టం. చివరికి చని పోయిన వాళ్లనూ బతికిస్తారని మత ప్రబోధకులు చెప్పే మాటలూ వారిపై ప్రభావాన్ని చూపిస్తాయి. మలయాళంలో వచ్చిన ట్రాన్స్ అనే సినిమలో తన బిడ్డ అనారోగ్యానికి గురైతే.. ఆస్పత్రి అవసరం లేదని.. చనిపోయినా మత ప్రబోధకుడు బతికిస్తాడని ఓ తండ్రి నమ్మకంతో ఉంటాడు. చివరికి కుమార్తెను పోగొట్టుకుంటాడు. అలాంటి ఘటనే మంచిర్యాలలో చోటు చేసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లిలో కల్వరి టెంపుల్ పేరుతో ఓ చర్చి ఉంది. ఆ చర్చి నిర్వాహకుడు యూట్యూబ్ లో బోధనలు చెబుతూ ఉంటారు. రాజమండ్రికి చెందిన ఓ వ్యక్తి అంబులెన్స్‌లో తన తల్లి శవాన్ని పెట్టుకుని చర్చి వద్దకు వచ్చారు. పాస్టర్ బతికిస్తారని.. ప్రార్థనలు చేయించాలని పట్టుబట్టారు. అయితే ఆ చర్చి సిబ్బంది లోపలికి వెళ్లనీయలేదు. ఆ పాస్టర్ కూడా బయటకు రాలేదు.ఆయన టచ్ చేస్తే చాలు... మా అమ్మగారు బతుకుతారు.. కానీ ఆయన దొరకడం లేదు.. టీవీలో ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ఎన్నో అద్భుతాలు చూస్తున్నాం.. ఆయన మహిమలకు కొదవ లేదు.. ఈ పాస్టర్ నిజమైన దైవభక్తుడు అందుకే ఆయనంటే నమ్మకం.. ఇదీ తన తల్లి శవాన్ని తీసుకొచ్చిన వ్యక్తి ధీమా.. నమ్మకం. ఆయన నమ్మకం ఎక్కడి వరకు వెళ్లిదంటే పాస్టర్ చేయి పడితే చనిపోయిన తన తల్లి కూడా లేచి వస్తుందని అందుకే శవాన్ని సైతం తీసుకువచ్చాడు.. ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రి కి చెందిన ఓ వ్యక్తి తల్లి మణికుమారి అనారోగ్యంతో మరణించారు. ఆయన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పాస్టర్ ప్రవీణ్‌కుమార్‌కు భక్తుడు. ఇక్కడి కల్వరి చర్చ్ ప్రవీణ్ ప్రార్ధనలు టీవీలో ప్రత్యక్ష ప్రసారాలు చూసి ఆయన మహిమల పట్ల ఆకర్షిత ుడయ్యాడు. అపారమైన నమ్మకం పెంచుకున్నాడు. ఆయన తల్లి మణికుమారి అనారోగ్యానికి గురి కాగా, హైదరాబాద్‌లోని ఆసుపత్రికి వైద్యం కొసం తీసుకువచ్చాడు. అక్కడ నాలుగు రోజులుగా చికిత్స పొందినా ఫలితం లేదని ఆమెను బెల్లంపల్లికి తీసుకువచ్చేందుకు సన్నద్ధమయ్యాడు. మణికుమారి చనిపోయింది. అయినా సరే, పాస్టర్ ప్రవీణ్ చేయి తాకితే తిరిగి ఆమె బతుకుతుందనే ఉద్దేశంతో శవాన్ని బెల్లంపల్లికి తీసుకువచ్చాడు. అయితే అక్కడి నిర్వాహకులు అతన్ని లోపలికి అనుమతించలేదు. దీంతో ఆయన చర్చి గేటు వద్దే చాలా సేపు నిరీక్షించారు. విషయం మీడియాకు తెలియడంతో అక్కడకు వెళ్లింది. పాస్టర్ ప్రవీణ్‌కుమార్ గొప్ప వ్యక్తి అని ఆయన టచ్ చేస్తే చాలు తన తల్లి లేచి కూర్చుకుంటదని వెల్లడించాడు. ఆయన మహిళలు ఎన్నో టీవీల్లో ప్రత్యక్షప్రసారాల ద్వారా చూశానని అందుకే నమ్మకంతో తీసుకువచ్చానని చెప్పాడు. అయితే, తల్లి పేరు మణికుమారి అని చెప్పిన ఆ వ్యక్తి తన పేరు మాత్రం వెల్లడించలేదు. విషయం పోలీసుల వరకు చేరడంతో వారు అతన్ని అక్కడి నుంచి పంపించినట్లు సమాచారం. ఇంతా చేసి ఆ వ్యక్తి ఇంజనీరింగ్ చేసిన వాడిగా గుర్తించారు. అంత చదువకుని మూఢనమ్మకాలతో శవాన్ని తీసుకువచ్చి తిరిగి బతుకుతుందని చెప్పడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# భావి ప్రపంచాన్ని శాసించేది ఆహారరంగమే

**హైదరాబాద్**



భావి ప్రపంచాన్ని శాసించేది ఆహారరంగమే. సృష్టిలో మారనిది ఒకే ఒక్కటి వ్యవసాయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన తెలుగు రైతుబడి యూట్యూబ్ ఛానల్ 1 మిలియన్ స్టోన్ మెగా ఈవెంట్ లో ముఖ్య అతిథిగా మంత్రి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సమాచార శాఖ మాజీ కమిషనర్, సీనియర్ జర్నలిస్ట్ కట్టా శేఖర్ రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ ఛైర్మన్ రాజావరప్రసాద్ రావు, రైతుబడి యూట్యూబ్ ఛానల్ అధినేత రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ మానవుడు స్థిరమైన వ్యవసాయం కనుక్కొని ఆచరించడం పదివేల సంవత్సరాలు అయింది. గత 120 ఏళ్ల కాలంలో వ్యవసాయరంగంలో అనేక మార్పులు సంభవించాయి. స్వాతంత్ర్య వచ్చిన కొత్తలో దేశంలో తిండిగింజలకే కొరత ఉండేది. అప్పట్లో వ్యవసాయం తర్వాత అతిపెద్ద పరిశ్రమ చేనేత. 1963 తర్వాత వచ్చిన సస్యవిప్లవం మూలంగా వచ్చిన ఎరువులు, నూతన వంగడాలతో పంటలలో దిగుబడి పెరిగింది

భారతదేశ వ్యవసాయ పితామహుడు అంటే బాబూ జగ్జీవన్ రామ్ అనే చెప్పాలని అన్నారు. సహజ ఎరువుల వినియోగం పెంచాలి. మనం తినే ఆహారంలో సమతుల్యత లేక అనారోగ్యం బారిన పడుతున్నాం. ఆరోగ్యవంతమైన భవిష్యత్ తరాల కోసం నేల ఆరోగ్యాన్ని పెంచేందుకు అందరం కృషిచేయాలి. రైతు తలఎత్తుకునే పరిస్థితి లేని దుస్థితి నుండి నేడు తెలంగాణలో నేను రైతును అని గర్వంగా చెప్పుకోగలుగుతున్నారుపనిచేయని వారికి, కష్టపడని వారికి ఈ భూమి మీద తినే హక్కు లేదని అయన అన్నారు. రైతుబడి ఛానల్ నిర్వహణ ఒక ఉదాత్తమైన ఆశయం. యూట్యూబ్ ఛానళ్లు ప్రస్తుతం సమాజానికి ఉపయోగపడుతున్నట్లు లేవు. కానీ ఈ వ్యవసాయ యూట్యూబ్ ఛానల్ రైతులకు ఎంతో ఉపకరిస్తున్నదని అన్నారు.శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం అంటే దండగ అన్న స్థితి నుండి కేసీఆర్ నాయకత్వంలో పండగ చేసుకున్నాం. రైతుబంధు, రైతుభీమా, సాగునీళ్లు, కరంటు, పంటల కొనుగోళ్లతో రైతుకు అండగా నిలిచారు. రైతుకు వ్యవసాయం గురించి సమాచారం ఇవ్వడం అవసరం. ప్రతి ఐదువేల ఎకరాలకు క్లస్టర్ ఏర్పాటు చేసి, రైతువేదిక నిర్మించి, వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించింది. రైతుబడి ద్వారా రైతుల విజయాలు, ఇబ్బందులను బయటకు తీసుకు రావడం కోసం రాజేందర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.

# ధర పలకని బంతిపూలు-కాలువలో పోసిన రైతులు

**రాజమండ్రి**

కర్నూలు నుంచి పువ్వులు తెచ్చి కడియపు లంక కాలువలో పారబో స్తున్నారు. నిలకడ లేని పూల ధరలతో రైతులు లబోదిబోమంటున్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా పూల ధరలకు రెక్కలు వచ్చిన సం గతి తెలిసిందే.అయితే మార్కెట్లో పూలను కొనేవారు లేక కాలవలోను,చెత్తకుప్ప ల్లోనూ పారబోసిన తీరు అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. అలాగని ఈ పువ్వులు పక్క ఊరు నుంచి లేదా పక్క మండ లం నుంచి తీసు కొచ్చినవి కాదు. ఎక్కడో కర్నూలు,చిత్తూరు తదితర జిల్లాల నుంచి తూర్పుగోదావరి జిల్లా కడియపులంక అంతరాష్ట్ర పూల మార్కెట్ కు తీసుకువచ్చి బేరాలు లేక పారబోయాల్సిన దయనీయ పరిస్థితి ఎదురైంది. కొనుగోలుదారులు అధికం గా ఉండడం వల్ల బుధ,గు రువారాల్లో కేజీ 40 నుంచి 70 రూపాయలు పలక డంతో ఈ బంతి పూలను టన్నుల కొలది కడియపు లంక మార్కెట్ కు తీసుకొ చ్చారు.సుదూర ప్రాంతాల నుండి తీసు కొచ్చిన ఈ బంతి పువ్వుల ధరలు తగ్గు ముఖం పట్టాయి. సాయంత్రం అయ్యేసరికి కొనేవారే లేకపోయారు. దీంతో ఆ పువ్వులకు మచ్చలు వచ్చి పాడైపోవడంతో ఇలా కాలువలో పారబోయవలసి వచ్చిందని రైతులు వాపోతున్నారు. కర్నూలు జిల్లా నుంచి బంతిపూలను వ్యాన్లో కడియపులంక తీసు కొచ్చామని తీరా ఇక్కడ కొనే వారు లేకపోవడంతో కాలువలో పారి పోసినట్లు నాగేశ్వర రెడ్డి అనే రైతు వాపోయారు.

# జానారెడ్డి రాజకీయ సన్యాసం

**హైదరాబాద్, ఆగస్టు 26:**

తెలంగాణలోని కాంగ్రెస్ రాజకీయ దిగ్గజం కుందూరు జానారెడ్డి రాజకీయ సన్యాసం తీసుకోబోతున్నారా..? వయోభారంతో క్రియాశీలక రాజకీయాలనుంచి వైదొలగాలని భావిస్తున్నారా..? తన రాజకీయ వారసత్వాన్ని కుమారులతో కొనసాగించేలా పక్కా ప్రణాళిక రచించారా..? అనే ప్రశ్నలు గత కొన్నిరోజుల నుంచి తలెత్తున్నాయి. వీటి గురించి తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. ఇక వివరాల్లోకి వెళ్తే ఇప్పటివరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజకీయ దురంధరుడు జానారెడ్డి ఎన్నికల బరి నుంచి తప్పుకున్నారు. 2023లో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోబోతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అత్యధిక కాలం మంత్రిగా ఆయన పనిచేశారు. ఇక నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో జానారెడ్డికి గట్టిపట్టుంది. వయోభారంతో క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలగాలని జానారెడ్డి భావిస్తున్నారు. తన రాజకీయ వారసత్వాన్ని కుమారులతో కొనసాగించేలా పక్కా ప్రణాళిక రచించారు. 2018, 2020 ఉప ఎన్నికల్లో ఓటమి తర్వాత జానారెడ్డి రాజకీయంగా సైలెంట్‌గా ఉన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ నేతల నుంచి పీసీసీ దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఈ దరఖాస్తులకు నేడు చివరి తేదీ. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు ముఖ్య నేతలంతా తాము పోటీచేసే స్థానాల్లో దరఖాస్తు చేసుకున్నారు. కానీ జానారెడ్డి అప్లై చేయలేదు. ఆయన స్థానంలో నాగార్జుసాగర్ నుంచి జానారెడ్డి చిన్న కుమారుడు జైవీర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఈసారి ఎన్నికలకు దూరంగా ఉండాలని జానారెడ్డి నిర్ణయం తీసుకోవడంతో ఆయన చిన్న కుమారుడు ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. నాగార్జున సాగర్ 2020లో జరిగిన ఉప ఎన్నికల నుంచి జానారెడ్డి చిన్న కొడుకు జైవీర్ రెడ్డి నాగార్జున



సాగర్ లోనే మకాం వేసి కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. దీంతో ఈసారి ఎన్నికలకు దూరంగా ఉండాలని జానారెడ్డి నిర్ణయం తీసుకోవడంతో ఆయన చిన్న కుమారుడు ఎన్నికల బరిలోకి దిగుతున్నారుమరోవైపు బీఆర్ఎస్ నుంచి తొలి జాబితాను సీఎం కేసీఆర్ ఇప్పటికే విడుదల చేశారు. ఈ జాబితాలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన 12 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇచ్చారు. నాగార్జున సాగర్ నుంచి బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్ బరిలోకి దిగుతున్నారు. నోముల భగత్ చేతిలో పరాజయాన్ని చవిచూసిన జానారెడ్డి.. ఈసారి ఎన్నికల్లో భగత్?తో తనయుడు జైవీర్ తలపడేలా ప్లాన్ చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ దరఖాస్తుల గడువు నేటితో ముగుస్తోంది. చివరి రోజు కావడంతో భారీగా అప్లికేషన్లు వచ్చే అవకాశం ఉందని గాంధీభవన్ వర్గాలు భావిస్తున్నాయి. దరఖాస్తుల గడువు ముగిసిన తర్వాత పరిశీలించి సర్వేల రిపోర్టుల ఆధారంగా అభ్యర్థులను ప్రకటించాలని కాంగ్రెస్ భావిస్తోంది.

**ఆరోందలకు పైగా ఆశావహులు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఆశావహులు క్యూకడుతున్నారు. ఒక్కో అసెంబ్లీ సీటుకు ముగ్గురు నలుగురు నేతలు దరఖాస్తు చేసుకుంటున్నారు. తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని నేతలకు విన్నవించుకుంటున్నారు. ఇప్పటికే 600 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో కొందరు స్వయంగా గాంధీభవన్ కు వచ్చి దరఖాస్తులు సమర్పించారు. మరికొందరు నేతలు తమ వ్యక్తిగత సిబ్బందితో దరఖాస్తు పంపించారు. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల్లో ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గానికి ఎక్కువ మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యధికంగా మూడు నియోజకవర్గాలకు దరఖాస్తులు సమర్పించారు. తన ఆశావాహులు అందరితో దరఖాస్తులను పెట్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాజీ ఎంపీ, క్రికెటర్ అజారుద్దీన్ నుంచి దరఖాస్తు చేశారు. జనగామ నియోజకవర్గం సీటును మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆశిస్తున్నారు. పొన్నాల తరపున నియోజకవర్గంలోని 4 మండలాల అధ్యక్షులు గాంధీభవన్ కు వచ్చి పొన్నాల తరుపున దరఖాస్తులు సమర్పించారు. పీసీసీ చీఫ్, ఎంపీ రేవంత్ రెడ్డి.. దరఖాస్తు చేసుకున్నారు. కొడంగల్ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. మరో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా...నల్గొండ అసెంబ్లీ టికెట్ కోసం దరకాస్తు పెట్టారు. కాంగ్రెస్ సీనియర్ జానారెడ్డి తనయుడు జయవీర్ నాగార్జున సాగర్ టికెట్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. గడువు పొడిగించేది లేదని పీసీసీ స్పష్టం చేయడంతో ఆఖరి రోజు దరఖాస్తుల హడావుడి పెరగబోతుంది. వీలైనంత త్వరగా అభ్యర్థులను ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ చురుగ్గా కసరత్తు చేస్తోంది. ఆశావహుల నుంచి వచ్చిన దరఖాస్తులను పీసీసీ ఎన్నికల కమిటీ నియోజకవర్గానికి ముగ్గురు అభ్యర్థుల చొప్పున స్క్రీనింగ్ కమిటీకి సిఫార్సు చేయనుంది. దరఖాస్తు చేసుకున్న వారిపై సర్వేలు చేసిన తర్వాత ఫైనల్ గా అభ్యర్థిని ఖరారు చేయనుంది హస్తం పార్టీ.

## మరో రూ. 647 కోట్ల పెట్టుబడులకు కోకా కోలా నిర్ణయం

**హైదరాబాద్ ఆగస్టు 26**

తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. పలు కొత్త కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తుండగా, ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన పలు కంపెనీలు.. తమ ప్లాంట్లను మరింత విస్తరించేందుకు సిద్ధమవుతున్నాయి.కోకా కోలా సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులను రెట్టింపు చేస్తుంది. సిద్దిపేటలోని ప్లాంట్‌ను మరింత విస్తరించాలని కోకా కోలా సంస్థ నిర్ణయం తీసుకుంది. ఈ ప్లాంట్‌లో అదనంగా రూ. 647 కోట్ల పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. వరంగల్ లేదా కరీంనగర్‌లో రెండో తయారీ యూనిట్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ. 2,500 కోట్ల పెట్టుబడులు పెట్టింది కోకా కోలా సంస్థ.

## 27 న చాత్తాద శ్రీవైష్ణవ భవననిర్మాణ భూమి పూజ

**హైదరాబాద్ ఆగస్టు 26**

ఈనెల 27 ఆదివారం రోజున మేడ్చల్ జిల్లా పీర్జాదీ గూడ లో ప్రభుత్వం కేటాయించిన స్థలములో చాత్తాద శ్రీవైష్ణవ భవన భూమి పూజ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి చాత్తాద శ్రీవైష్ణవ బంధువులందరు వేల సంఖ్యలో తరలి వచ్చి మన ఐఖ్యతను ,మన బలం బలగం ప్రభుత్వానికి చాటాలని తెలంగాణా చాత్తాద శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశ్వాపురం వేణుమాధవ్, ఉపాధ్యక్షులు టి.కేశవ కుమార్ లు పిలుపునిచ్చారు. ప్రముఖులతో వైభవంగా భవన నిర్మాణ భూమి పూజ జరుగునని తెలిపారు. ఈ భూమి పూజ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేస్తారని వారు తెలిపారు అలాగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి టి పద్మారావు గౌడ్, కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, పశు సంవర్ధక శాఖా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, క్రీడల శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్ రావు తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.

## చెట్లను నరికి, ప్రకృతిని నాశనం చేస్తే విలయాలు సంభవిస్తాయి

### స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

**బాన్సువాడ ఆగస్టు 26**

ప్రకృతి దేవుడు ఇచ్చిన వరం, ప్రకృతిని కాపాడితే అది మనలను కాపాడుతుందని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చెట్లను నరికి, ప్రకృతిని నాశనం చేస్తే విలయాలు సంభవిస్తాయని హెచ్చరించారు. దేశంలో ప్రతి మనిషికి సగటున కేవలం మూడు చెట్లు మాత్రమే ఉన్నాయని చెప్పారు. వాతావరణం సమతుల్యత బాగా ఉండాలంటే భూ విస్తీర్ణంలో 33 శాతం అడవులు ఉండాలి. స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టిన కోటి వృక్షార్చనలో భాగంగా బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం పెంచడానికి 2016లో ప్రభుత్వం 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. 230 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించుకోగా దానిని అధిగమించి ఇప్పటి వరకు 270 కోట్ల మొక్కలు నాటారని చెప్పారు. 2014లో తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు అడవుల విస్తీర్ణం 26 శాతం ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం కృషి, హరితహారం కార్యక్రమంతో ఇప్పుడు 33 శాతానికి పెరిగిందని తెలిపారు. చెట్లు ఉంటే వర్షాలు పడతాయని వెల్లడించారు. చెట్లను నాటడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. ఒక్కరోజు కోటి మొక్కలు నాటే 'కోటి వృక్షార్చన' కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందన్నారు.

# ప్రపంచానికి మన దేశం అందించిన అరుదైన విద్య కర్ర సాము....

**మారిన పరిస్థితుల్లో ప్రాచీన క్రీడలకు ప్రాధాన్యత లభించడం అభినందనీయం...**

**ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ**

**కర్నూలు**




స్పోర్ట్స్. ప్రపంచానికి మన దేశం అందించిన అరుదైన క్రీడా కర్ర సాము(సిలంబం) అని, అలాంటి క్రీడకు ప్రస్తుతం గుర్తింపు లభించడం అభినందనీయమని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రలజీస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కర్ర సాము క్రీడా పోటీలను డాక్టర్ శంకర్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్ర సాము విద్య క్రీడా సంఘం కార్యదర్శి రాఘవేంద్ర ,గోపి తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఆధునిక ఆయుధాలు లేని రోజుల్లోనే కర్ర సాము ద్వారా ప్రత్యర్థులను ఎదుర్కొనే వారని చెప్పారు. ప్రాచీన కాలంలో ఆత్మ రక్షణకు కర్ర సాము ఎంతో ఉపయోగపడేదని వివరించారు. అలాంటి క్రీడకు మళ్లీ పూర్వ వైభవం లభించడం అభినందనీయమని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు. క్రీడల్లో పాల్గొంటే తమ పిల్లలు చదువులో వెనుకబడతారు అనే ఆలోచన నుండి తల్లిదండ్రులు బయటికి రావాలని, తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి చదువులో మరింత రాణించే అవకాశం ఉందని వివరించారు. మన దేశం అన్ని రంగాల్లోనూ ముందు ఉందని, క్రీడారంగంలోనూ మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇందుకు భావిభారత పౌరులైన విద్యార్థులు క్రీడల్లో క్రమశిక్షణ అంకిత భావంతో సాధన చేసి జాతీయ అంతర్జాతీయ కారులుగా క్రీడాకారులుగా ఎదగాలని చెప్పారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా 18 ఏళ్ల యువకుడైన ప్రగ్యానంద్ అంతర్జాతీయ క్రీడాకారుడైన కార్ల్సన్ తో పోటీ పడటమే నిదర్శనం అని చెప్పారు. విద్యార్థులు గెలుపు ఓటములకు అతీతంగా క్రీడల్లో పాల్గొనాలని ఆయన చెప్పారు. గెలుపు ఓటములు ప్రామానికము కాదని, కేవలం క్రీడల్లో పాల్గొన్నమా లేదా అన్నదే ముఖ్యమని ఆయన వివరించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల చెడు అలవాట్లకు దూరంగా చక్కటి క్రమశిక్షణ గల పౌరులుగా ఎదుగుతారని వివరించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఈనెల 29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా బహుమతులను అందజేస్తారని వివరించారు. కర్నూల్ నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు తాను ఎప్పుడూ ముందు ఉంటానని డాక్టర్ శంకర్ శర్మ వెల్లడించారు.

## ఎమ్మెల్సీ పల్లా పై మండిపడ్డ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

**జనగామ**

జనగామ జిల్లా కేంద్రంలోని ఓ వేడుకల మందిరం లో దివ్యంగుల ఆసరా పెన్షన్ పెంపు కార్యక్రమంలోఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాల్గోన్నారు. కార్యక్రమంలో స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ పోకల జమున మాట్లాడుతుండగా ముత్తిరెడ్డి వర్గం కార్యకర్తలు అడ్డుపడ్డారు.
ఎవరికీ టికెట్ ఇచ్చిన పని చేయాలని, ముత్తిరెడ్డి కూడా తన బాధ ను చెప్పుకున్నరని, ఎవరికీ టికెట్ ఇచ్చిన పని చేయాలని ప్రసంగిస్తుండగా, కార్యకర్తలు అడ్డుపడ్డారు. వారిని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి శాంతింపచేసారు..
ముత్తిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్ రెడ్డి పై ఆగ్రహాం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి స్థాయిని దిగజర్చుతు చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. తెలంగాణ అస్థిరత్వం కొసం ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని వక్రీకరించి మాట్లాడడం సరైనది కాదు. డబ్బు మదం తో అమాయకమైన నాయకులను కోనుగోలు చేసి వారిని మలినం చేయడం మానుకోవాలని అయన అన్నారు.

## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

**నరసాపురం**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం లో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఈరోజు మదర్ థెరిస్సా పౌండర్ దివి సత్యాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు కలవకొలను తులసీరావు, జనసేన నాయకులు చాగంటి మురళీకృష్ణ (చిన్న) డాక్టర్ రాజ్యలక్ష్మి. మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ముఖ్య అతిధులుగా పాల్గొని మదర్ థెరిస్సా సేవలను కొనియాడారు. పేదలకు సేవలు అందించిన మదర్ థెరిస్సా సేవ సమితి పేరుతో దివి సత్యన్ గత 30 ఏళ్లుగా చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు.

# పేదలకు ఉచిత వైద్యం అందించడం అభినందనీయం

**తాడేపల్లిగూడెం**

పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడం అభినందనీయమని మాజీ మంత్రి,వైసిపి జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాధ రాజు అన్నారు. పెంటపాడు మండలం అలంపురం గ్రామంలో శ్రీ వెంకటరమణ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ట్రస్ట్ చైర్మన్ కొలను వాడ పెద్ద కృష్ణంరాజు అధ్యక్షత వహించారు. రాజానగరం జిఎస్ఎల్ వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, డాక్టర్ గోగినేని తరుణ్ ప్రత్యేక అతిధులుగాపాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రంగరాజు మాట్లాడుతూ అల్లంపురం వంటి గ్రామీణ ప్రాంతాల్లో ఈ ఆసుపత్రి ఏర్పాటు చేయడం, ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం గ్రామీణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఉచిత వైద్యం అందించడం కోసం ఒక భవనాన్ని నిర్మించడం, ప్రముఖ వైద్యులను రప్పించి వైద్య సేవలు అందించడం పెద కృష్ణంరాజు సేవా దృక్పథానికి నిదర్శనమని అన్నారు. ఈ ఉచిత ఆసుపత్రిని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రి నూతన భవన ప్రారంభోత్సవ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రాజానగరం జిఎస్ఎల్ ఆసుపత్రికి చెందిన వైద్యులు, విజయవాడ న్యూరో స్పెషలిస్ట్ డాక్టర్ తీగల రమేష్, హైదరాబాదు అపోలో హాస్పిటల్ డాక్టర్ వి రాజశేఖర్ తదితరులు పాల్గొని వైద్య సేవలు



అందించారు. సభాధ్యక్షులు,శ్రీ వెంకటరమణ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొలనువాడ పెదకృష్ణంరాజు మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందించాలనే సేవా దృక్పధం తో ఈ ఆసుపత్రి నిర్మించామని తెలిపారు. నిడదవోలు రాజేశ్వరి నేత్ర వైద్యశాల వారి సహకారంతో నేత్ర వైద్యం,భీమవరం విష్ణు దంత వైద్యశాల వారి సహకారంతో దంతవైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అన్ని రకాల రోగాలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య సేవలు నిర్వహించడానికి సహకరించిన వైద్యులు,ప్రముఖులు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. సుమారు 2000 మందికి ఈ మెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు.

## రూమర్స్ పై స్పందించిన రాహుల్ సిప్లిగంజ్

గత కొన్ని రోజులుగా సింగర్ రాహుల్ సిప్లిగంజ్ పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు రూమర్స్ వస్తున్నాయి. ఈ రూమర్స్ పై స్వయంగా రాహుల్ సిప్లిగంజ్ స్పందించారు. ప్రతి ఒక్కరికి ఒక విషయంలో క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నా. నేను ఎలాంటి రాజకీయాల్లోకి వెళ్లడం లేదు. గోషామహల్ నియోజకవర్గం నుంచి నేను ఎమ్మెల్యే గా పోటీ చేయబోతున్నట్లు రూమర్లు వస్తున్నాయి. కొన్ని రోజుల నుంచి వైరల్ అవుతున్న ఈ వార్తలు అన్నీ ఫేక్. ఎలాంటి వాస్తవం లేదు.
నేను అన్ని పార్టీల రాజకీయ నాయకులని గౌరవిస్తాను. నేను ఆర్టిస్ట్ ని, వినోదం అందించడమే నా పని. నేను జీవితాంతం ఆర్టిస్ట్ గానే ఉంటాను. అన్ని మీడియా ఛానల్స్ లో, యూట్యూబ్ ఛానల్స్ లో నా గురించి ఈ ఫేక్ న్యూస్ ఎందుకు వైరల్ అవుతున్నాయో అర్థం కావడం లేదు.



సంగీతంలోనే నా కెరీర్ కొనసాగిస్తాను. ఇండస్ట్రీలో నేను చేయాల్సి పని చాలా ఉంది. ఏ పార్టీ నుంచి రాజకీయ నాయకులు నన్ను కలవడం కానీ.. నేను వారిని కలవడం కానీ జరగలేదు. ఇలాంటి రూమర్స్ సృష్టించడం ఆపండి అంటూ రాహుల్ సిప్లిగంజ్ తన గురించి వస్తున్న రూమర్స్ పై వివరణ ఇచ్చారు.

# కేసీఆర్ తో పోటికి రాములమ్మ

**నిజామాబాద్, ఆగస్టు 26:**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల హడావిడి మొదలైంది.. ఏకంగా ఒకేసారి 115 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మరింత హీట్ పెంచారు.. అయితే, ఈ సారి ఆయన రెండు నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగబోతున్నారు.. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసిన ఆయన.. తాను ప్రస్తుతం ప్రాతినిథ్యం వహిస్తోన్న గజ్వేల్‌తో పాటు కామారెడ్డి అసెంబ్లీ స్థానం నుంచి కూడా పోటీకి దిగనున్నట్టు ప్రకటించారు. మరోవైపు కామారెడ్డిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నేత షబ్బీర్ అలీ పోటీలో ఉండబోతున్నారు.. ఇదే సమయంలో.. బీజేపీ నుంచి బరిలోకి దిగేందుకు మాజీ ఎంపీ, సీనియర్ నేత విజయశాంతి అలియాస్ రాములమ్మ కూడా సిద్ధం అవుతున్నారట.. బీజేపీ అభ్యర్థిగా కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో దిగేందుకు తాను సిద్ధమని ఆమె సోషల్ మీడియా వేదికగా సంకేతాలిచ్చారు.. ఆ అవకాశం తనకే కల్పించాలంటూ.. పార్టీ అధిష్టానానికి విజయశాంతి చెప్పినట్టుగా తెలుస్తోంది.అయితే, "కామారెడ్డి అసెంబ్లీ పై నా పోటీ విషయం మా పార్టీ నిర్ణయిస్తది.. రెండు రోజులుగా పాత్రికేయ మిత్రులు, మీడియాలో వస్తున్న వార్తల ప్రసారాలపై అడుగుతున్న ప్రశ్నలకు నా సమాధానం ఇంతే.. బీజేపీ కార్యకర్తలం ఎవరైనా పార్టీ ఆదేశాలను పాటించడం మాత్రమే మా విధానం.. ఏది ఏమైనా కామారెడ్డి, గజ్వేల్ రెండు నియోజకవర్గాలలో బీజేపీ గెలుపు, తెలంగాణ భవిష్యత్తుకు తప్పనిసరి అవసరం. ఇది ప్రజలకు తెలియపర్చటం తెలంగాణ ఉద్యమకారుల అందరి బాధ్యత, బహుశా.. జై శ్రీరామ్.. హర హర మహాదేవ.. జై తెలంగాణ" అంటూ ట్వీట్ చేశారు విజయశాంతి. ఈ ట్వీట్‌తో చెప్పకనే కామారెడ్డి నుంచి బరిలోకి దిగుతాననే సంకేతాలు ఇచ్చారనే చర్చ సాగుతోంది.. బీజేపీలో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన విజయశాంతి.. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో తల్లి తెలంగాణ పార్టీని స్థాపించారు విజయశాంతి.. ఆ తర్వాత కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్‌లో తన పార్టీని విలీనం చేశారు రాములమ్మ.. టీఆర్ఎస్ నుంచి ఎంపీగా విజయం సాధించారు.. కానీ, ఆ తర్వాత తనకు పార్టీలో తగినంత ప్రాధాన్యత దక్కడంలేదంటూ రాజీనామా చేసి బయటకు వచ్చేశారు.. ఇక, కాంగ్రెస్ పార్టీలోనూ





పనిచేశారు విజయశాంతి.. అక్కడ కూడా ఇమడలేక.. చివరకు మళ్లీ బీజేపీలోకి వచ్చేశారు.. తిరిగి తన సొంత ఇంటికి వచ్చినట్టు ఉందనే కామెంట్ కూడా చేశారు. కానీ, కేసీఆర్‌తో ఆ నాటి నుంచీ రాజకీయ విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి.. రాజకీయంగా ఇప్పటికీ కేసీర్‌ను ప్రత్యర్థిగానే భావిస్తున్న రాములమ్మ.. అవకాశం దొరికినప్పుడల్లా తెలంగాణ సర్కార్‌పై, సీఎం కేసీఆర్‌పై ఓ రేంజ్‌లో విరుచుకుపడుతున్నారు.. ఇక, సోషల్ మీడియాలో.. యాక్టివ్‌గా ఉంటున్న ఆమె.. ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారు.. కొడితే పెద్ద తలకాయనే కొట్టాలన్నట్టుగా కేసీఆర్‌పై పోటీకి రెడీ అవుతున్నారట రాములమ్మ. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూసిన ఆమె.. ఆయన విధానాలను ఎండగట్టడం తనకు చాలా ఈజీ అంటున్నారట.ఈ సారి కేసీఆర్ ఎంచుకున్న కామారెడ్డి నుంచే పోటీ చేయాలని భావిస్తున్నారట విజయశాంతి.. దీంతో, అగ్రనేతలు పోటీ చేసే స్థానాలపై ఆయా పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక విషయంపై తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. కేసీఆర్‌పై, విజయశాంతి పోటీకి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది.. ఈ విషయాన్ని పరోక్షంగా ధృవీకరిస్తూ.. పార్టీ ఆదేశిస్తే కామారెడ్డి నుండి పోటీకి రెడీ అంటూ ఆమె ట్వీట్ చేశారు.. ఇక, బీజేపీ కూడా విజయశాంతికి ఆ స్థానం నుంచే బరిలో దింపేలా ప్లాన్ చేస్తుందని సమాచారం.. ఎన్నికల్లో గెలుపోటముల మాట ఎలా ఉన్నా.. ఈ ఎన్నికల్లో బడా లీడర్ల మధ్య పోటీ.. పొలిటికల్ హీట్ పెంచబోతోంది. మరి.. కేసీఆర్ పోటీ చేస్తున్న ఆ రెండు స్థానాల నుంచి బీజేపీ ఎవరిని బరిలోకి దింపుతుంది.. రాములమ్మను నిజంగానే కామారెడ్డిలో పోటీకి పెడుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది.ఇక, రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం రాములమ్మ సొంతం.. ఈ మధ్యే తాను రాజకీయాల్లో వచ్చి 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. "నాది పదవుల ప్రయాణ రాజకీయ జీవితం కాదు. దైవాన్ని విశ్వసించే అంతఃకరణ, తరాల తెలంగాణ ప్రజల కష్టాలు చూసి చలించి, ఉద్యమించే మనో ప్రేరణ ? రెంటి సమాహారం. ఇది బహుశా తీవ్రమైన నా సంఘర్షణా భరిత 25 సంవత్సరాల రాజకీయ పయనం కావచ్చు.. అయితే, బీజేపీ అంటే, నేను విశ్వసించే అంతఃకరణ నమ్మకం, తెలంగాణ అంటే ఆ విశ్వాసం, నమ్మకాలను మించిన నా ప్రజా ప్రయాణం. కానట్లయితే, 2005ల నేను, బీజేపీని వదిలి తెలంగాణ ఉద్యమ బాట పట్టి ఉండకపోవచ్చు. బీజేపీపై ఔఅం భాగస్వామ్య ఒత్తిడి వల్ల, నాడు ఆత్మగౌరవ తెలంగాణా ఒక్క అంశం కాకుంటే, నేను 1998 నుండి 2005 వరకూ దేశమంతా పనిచేసిన నా బీజేపీని నాడు ఎందుకు దూరం చేసుకోవాల్సి వస్తది? నేడు కొంతమంది బీజేపీ వ్యతిరేక మీడియా నా పైన చెప్తున్నట్లు, ఆ రెంటి మధ్య భవిష్యత్ ఘర్షణ? బహుశా వారి ఊహాగాన సృష్టిత అవాస్తవం" అంటూ ట్వీట్ చేశారు. 25 రాజకీయాలు చూసిన ఆమె.. ఈ సారి ఎలాగైనా చట్టసభల్లో అడుగుపెట్టాలన్న సంకల్పంతో ఉన్నారు. సినీ రంగంలో ఓ వెలుగువెలిగిన ఆమె.. లేడీ అమితాబ్‌గా ఓ ఫైర్ బ్రాండ్.. లేడీ సూపర్ స్టార్‌గా కొన్నేళ్ల పాటు వెండితెర మీద చెరగని ముద్రవేశారు.. ఆ తర్వాత రాజకీయాల్లోకి అడుగుపెట్టి అక్కడ కూడా తాను ఓ ఫైర్ బ్రాండ్ అని నిరూపించుకున్నారు.. ఎంపీగా తన సేవలు అందించారు.. ఇప్పుడు అసెంబ్లీలో అడుగుపెట్టాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు.. మరి. ఈ ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలు వస్తాయో వేచిచూడాలి.

# లోకేష్ పై మండిపడ్డ ఎమ్మెల్యే మేకా

**నూజివీడు**

ఏలూరు జిల్లా నూజివీడు మండలం తుక్కులూరులో వైసీపీ నాయకుల పై టిడిపి కి చెందిన యువగళం టీం టిడిపి కార్యకర్తలు దాడి చేయడంపై స్థానిక ఎమ్మెల్యే మేకా.ప్రతాప్ అప్పారావు ఆగ్రహం వ్యక్తం చేసారు. వైసీపీకి చెందిన పాలడుగు విజయకుమార్,ఎలమర్తి చిట్టిబాబు,తమ్మిశెట్టి చిన్ని , తోమ్మండ్రు బుజ్జి లపై దాడి చేయటంతో గాయాలయ్యాయని అయన అన్నారు. పాలడుగు విజయకుమార్ ను చిట్టిబాబును గాయపడి చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే పరామర్శించారు. పట్టుమని 1000 మంది కూడా లేని యువ గళం పాదయాత్ర పై నూజివీడు ప్రజలకు అర్థమైందని అయన అన్నారు. జగన్ పాదయాత్రలో బత్తులవారిగూడెంలో టిడిపికి చెందిన ఓ వ్యక్తి జెండా పట్టుకుని వచ్చారు. సామరస్యంగా వ్యవహరించి పక్కకు వెళ్ళమని చెప్పాము ఇటువంటి గొడవలు పెట్టుకోలేదు అది మా సంస్కృతి అని తెలిపారు. నూజివీడు మా కార్యాలయం ముందు కవింపు చర్యలకు తెగబడ్డారు. మా కార్యకర్తలను సమయవనం పాటించమని చెప్పాం. నూజివీడుకు ఇటువంటి సంస్కృతి లేదు ఇప్పటికైనా యువనేత లోకేష్ తన కార్యకర్తలను అదుపులో పెట్టుకోవాలని అయన హెచ్చరించారు.

# సీనియర్ న్యాయవాదులకు సత్కారం

**నరసాపురం**

న్యాయ వ్యవస్థ లో పట్టిందల్లా బంగారం కావాలంటే నిజాయితీ, చిత్తశుద్ధి ఉండాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులుకు నిర్వహించిన సత్కార వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గోదావరి జిల్లాలో ఎటకారం తో పాటు మమకారం ఎక్కువ అన్నారు.నరసాపురం బార్ అసోసియేషన్ మంచి మెరికలు లాంటి న్యాయ వాదులను తీర్చిదిద్దాలన్నారు.రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ప్రేమ, ఆప్యాయతలు నరసాపురం బార్ అసోసియేషన్ లో ఉన్నాయన్నారు.సీనియర్ న్యాయవాదులు ప్రాక్టీస్ చేయకపోయినా బార్ అసోసియేషన్‌అనుబంధాన్ని కొనసాగించాలి.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా దానయ్యానాయుడు, పాలకవర్గం సభ్యులు న్యాయమూర్తులు, న్యాయవాదులు ను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టి.మల్లిఖార్జున రావు, జస్టిస్ రావు రఘునందనరావు, జిల్లా, సెషన్స్ జడ్జి సి.పురుషోత్తమ కుమార్, నరసాపురం పదవ ఆదనపు జడ్జి పి.విజయదుర్గ, హైకోర్టు న్యాయవాదులు కృష్ణ సీవీ గ్రంధి, కె.చిదంబరం, హెచ్.చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన పోషక ((మెను)) ఆహారం అందించాలి

**ఎంపీడీవో సుబ్బరాజు**

**ప్రాథమిక పాఠశాలలు ఆకస్మిక తనిఖీలు**

**కౌతాళం**

పిల్లలకు నాణ్యమైన పూజకాహారం విలువలు అందించాలని ఎంపీడీవో సుబ్బరాజు పేర్కొన్నారు శనివారంజిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కౌతాళం మండలం లోని ఎరిగేరి ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి, టీచర్స్ అటెండెన్స్ ,రిజిస్టర్ ను పరిశీలించి ,స్కూల్ వివరములను మరియు మధ్యాహ్నం ప్రభుత్వ మెనూ వివరములను హెడ్మాస్టర్ ఆంధ్రయ్య ను అడగగా మొత్తం 5 మంది టీచర్స్ పనిచేయుచున్నారని, ఇందులో ఒకరు స్టడీ లీవ్ లో ఉన్నారని, మెనూ ప్రకారం 10.30 గంటలకు రాగి జావ ఇవ్వడం జరుగుతుందని , మధ్యాహ్నం 12.05 గంటలకు స్వీట్ పొంగలి, అన్నం, పప్పు , చారు వడ్డించడం జరుగునని తెల్పడం జరిగినది .తదనంతరం " సర్వ శిక్ష అభియాన్



" అసిస్టెంట్ ఇంజనీర్ శివ శంకర్ తో కలసి నాడు - నేడు ఫేస్ -2 పథకం క్రింద నిర్మాణం లో ఉన్న మేజర్ మరియు మైనర్ పనులను అనగా టాయ్ లెట్స్, ఎలక్ట్రిఫికేషన్ , డ్రింకింగ్ వాటర్, సంప్ తదితర వాటిని పరిశీలించడం జరిగింది.ఈ సంధర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనము తయారు చేయించాలని, నాడు- నేడు క్రింద పనులను త్వరిత గతిన చేపట్టి, నిర్ణీత సమయం లోగా పూర్తి చేయాలని హెడ్మాస్టర్ ను ఆదేశించడం జరిగినది.

# తెలంగాణలో కోకోకోలా పెట్టుబడులు

**హైదరాబాద్, ఆగస్టు 26**

తెలంగాణలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టాలని కోకాకోలా సంస్థ నిర్ణయం తీసుకొంది. తాజాగా తమ అదనపు పెట్టుబడులకు సంబంధించినటువంటి ప్రణాళికలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు వెల్లడించింది. ఈ మేరకు ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న కేటీఆర్‌తో ఆ సంస్థ ఉపాధ్యక్షుడు జేమ్స్ మేక్ గ్రివి భేటీ అయ్యారు. తమ సంస్థకు భారత్ మూడో అతిపెద్ద మార్కెట్ అని జేమ్స్ తెలిపారు. అలాగే తమ కార్యకలాపాలను విస్తరించే వ్యూహంతో మరింతగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. అయితే ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో తమ పెట్టుబడులను రెట్టింపు చేస్తున్నట్లు ఆయన వివరించారు.సిద్దిపేట జిల్లా వాసులకు మరో శుభవార్త అందింది. జిల్లాలోని అమీన్‌పూర్ వద్ద సంస్థకు ఉన్న భారీ బాటిలింగ్ ప్లాంట్ విస్తరణకు గతంలోనే రూ.100 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టామని తెలిపారు. అయితే ఇప్పుడు దీనికి అదనంగా సిద్దిపేట జిల్లాలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో నూతన బాటిలింగ్ ప్లాంట్ నిర్మాణానికి.. ఏప్రిల్ నెల 22వ తేదిన తెలంగాణ ప్రభుత్వంతో ఒక ఎంవోయూ కూడా కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వ్యాపార వృద్ధిని దృష్టిలో ఉంచుకొని అదనంగా మరో 647 కోట్ల రూపాయలను ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సిద్దిపేట జిల్లా ప్లాంట్‌లో పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నటువంటి ఈ ప్లాంట్ ఈ ఏడాది డిసెంబర్ 24 నాటికి పూర్తి అవుతుందని ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.ఇదిలా ఉండగా రెండో నూతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా సంసిద్ధంగా ఉన్నామని సంస్థ ప్రకటించింది. కరీంనగర్ లేదా వరంగల్ ప్రాంతంలో ఈ తయారీ కేంద్రం వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ప్రతిపాదిత నూతన తయారీ ప్లాంట్ పెట్టుబడితో కలిపి దాదాపుగా రూ.2,500 కోట్లకు పైగా పెట్టుబడులను.. తెలంగాణలో పెట్టినట్లు అవుతుందని కోకాకోలా సంస్థ ప్రతినిధులు మంత్రి కేటీఆర్‌కు తెలియజేశారు. మరో విషయం ఏంటంటే కోకాకోలా సంస్థ తమ పెట్టుబడులను రెట్టింపు చేసేందుకు నిర్ణయం తీసుకోవడంపై ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ఆ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ఆ సంస్థ ప్రతిపాదిస్తున్న నూతన రెండో తయారీ కేంద్రానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి అన్ని రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయనడానికి తాజాగా కోకాకోలా సంస్థ ప్రకటించిన అదనపు పెట్టుబడులే సాక్ష్యంగా నిలుస్తాయని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదిలా ఉండగా కొన్ని రోజుల క్రితం కే?టీఆర్ అమెరికాకి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే ఆయన అక్కడ వివిధ సంస్థల ప్రతినిధులతో భేటీ అవుతూ రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టే దిశగా అడుగులు వేస్తున్నారు.భారీ పెట్టుబడులు...తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వరద కొనసాగుతోంది. పెంపుడు జంతువుల ఆహార తయారీ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇప్పటికే సిద్ధిపేటలో రెండు వందల కోట్లు పెట్టుబడి పెట్టిన మార్స్ గ్రూప్ తెలంగాణలో మరో రూ.800 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తంచేసింది. అంతర్జాతీయ సంస్థగా పేరుపొందిన మార్స్ గ్రూప్ తెలంగాణలో వ్యాపార విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. శుక్రవారం మార్స్ సంస్థ చీఫ్ డేటా అండ్ అనలిటిక్స్ ఆఫీసర్ శేఖర్ కృష్ణమూర్తి బృందం అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్‌తో సమావేశమైంది. అనంతరం కొత్తశేఖర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ... ఇప్పటికే తాము సిద్దిపేట జిల్లాలో రూ.200 కోట్లు పెట్టుబడులు పెట్టామన్నారు. ఈ పరిశ్రమలో పెంపుడు జంతువుల ఆహార తయారీ చేస్తూ పెద్దఎత్తున కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు. 2021 డిసెంబరులో అదనంగా రూ.500 కోట్ల పెట్టుబడితో కార్యకలాపాల విస్తరణకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. తమ సంస్థ ఉత్పత్తులకు మార్కెట్‌లో స్పందన లభించిందన్నారు. తెలంగాణాలో పెట్టుబడులకు స్నేహపూర్వక వాతావరణం ఉందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణాలో తాజాగా మరో రూ.800 కోట్ల పెట్టుబడి పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. పరిశోధన, ఆవిష్కరణ, అభివృద్ధి, సుస్థిరత వంటి విభాగాల్లో విస్తరణకు అవకాశాలనూ అందిపుచ్చుకుంటామన్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రోత్సాహానికి వీలైనంత సాయం అందిస్తామన్నారు. తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామమన్నారు.

మార్స్ సంస్థ భారీ పెట్టుబడికి ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. కొత్త కంపెనీల నుంచి పెట్టుబడులు రావడం ఎంత ముఖ్యమో.. ఇప్పటికే రాష్ట్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలు తిరిగి తెలంగాణలోనే తమ విస్తరణపై దృష్టి సారించడమూ అంతే ముఖ్యమన్నారు. భవిష్యత్తులో మరింత సహకారం అందిస్తామన్నారు.ఒక కంపెనీ తాను కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రాంతంలో.. తిరిగి పెట్టుబడులు పెట్టడం అంటే ఆ ప్రాంతంలో ఉన్న పారిశ్రామిక అనుకూల వాతావరణానికి సూచికని కేటీఆర్ పేర్కొన్నారు. భారీ ఎత్తున పెట్టుబడి పెట్టి విస్తరిస్తున్న మార్స్ గ్రూప్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. కేవలం రూ.200 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన సంస్థ.. రూ.1500 కోట్ల స్థాయికి చేరిందని అన్నారు. ఇది రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతను వివరిస్తుందని చెప్పారు. భవిష్యత్‌లోనూ సంస్థ మరింతగా తెలంగాణ కేంద్రంగా విస్తరిస్తుందన్న ఆశాభావాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు.అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ప్రఖ్యాత ఓమ్నికాం గ్రూప్ హైదరాబాద్‌లో తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. మంత్రి కేటీఆర్‌తో న్యూయార్క్‌లో సంస్థ సీనియర్ ప్రతినిధి బృందం సమావేశమైంది. అనంతరం దీనిపై మంత్రి స్పందిస్తూ.. ఓమ్నికాంతో మే నెలలో ప్రాథమిక చర్చలు జరిపామని, అవి ఫలించి హైదరాబాద్‌లో వారు సెంటర్ ఏర్పాటు చేస్తుండటం గొప్ప విషయం అన్నారు. ఈ కేపబులిటీ సెంటర్ ఏర్పాటుతో తెలంగాణలో 2,500 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని కేటీఆర్ అన్నారు.ఓమ్నికాం సంస్థ గ్లోబల్ ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ జైద్ అల్ రషీద్ మాట్లాడారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు కోసం భారతదేశంతోపాటు అంతర్జాతీయంగా అనేక ఇతర నగరాలను పరిశీలించామన్నారు. చివరకు హైదరాబాద్‌లో ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 100 దేశాల్లో తమ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. భారత్‌లో మరింత విస్తరించేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందన్నారు. తెలంగాణలో పెట్టుబడి పెట్టడం ఆనందంగా ఉందన్నారు.

# వైద్య ఆరోగ్య పరీక్షలు ఉచితం

**ప్రభుత్వ మొబైల్ ఎక్సరే వాహనంలో**

**సద్వినియోగం చేసుకోండి**

**కౌతాళం**

పోషకాహారం సరిగ్గా లేనివారు మరియు రెండు మూడు వారాల దగ్గుతో బాధపడుతున్న వారు సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో మొబైల్ ఎక్సరే వాహనం అందుబాటులో ఉంటుంది కావున ప్రభుత్వ ఆసుపత్రికి తరలివచ్చి మీ వైద్య ఆరోగ్య మును పరీక్షించుకోవాలని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. వైద్య అధికారి ఆదేశాల మేరకు ఏఎన్ఎం , ఎమ్ ఎల్ హెచ్ పి మరియు మీకు అందుబాటులో ఉండే ఆశ వర్కర్లు గ్రామ ప్రజలకు తెలియపరుస్తూ వారిని ప్రభుత్వ





ఆసుపత్రి మొబైల్ ఎక్సరే వాహనంకు పిలుచుకొని వచ్చి వారికి వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించాలని కోరారు. గ్రామ ప్రజలు ఉచితంగా ప్రభుత్వ మొబైల్ ఎక్సరె వాహనంలో వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మరియు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న

**మదర్ తెరిసా జయంతి వేడుకలు**

**కౌతాళం**

సమాజ సేవకు ధన , జన బలం అవసరం లేదని మంచి మనసు ఉంటే చాలని, "ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న" అని చాటి చెప్పిన మహోన్నత మాతృమూర్తి మదర్ తెరిసా ఆని ప్రతిభ పబ్లిక్ హై స్కూల్ యాజమాన్యం దూద్ భాషా పేర్కొన్నారు.. శనివారం మదర్ థెరిస్సా 113వ జయంతి వేడుకను ప్రతిభ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ఉపాధ్యాయ బృందం మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి



మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానం ఉందని కాబట్టి ప్రతి విద్యార్థిని బాగా శ్రద్ధగా క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో మానవతా దృక్పథంతో సమాజ సేవ చేస్తూ ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మార్చి 22న పుష్ప 2




ఇండియన్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్స్ లో 'పుష్ప- ది రూల్' ఒకటి. అల్లు అర్జున్ - సుకుమార్ కాంబినేషన్లో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. 'పుష్ప- ది రైజ్' పాన్ ఇండియా స్థాయిలో విజయం సాధించడంతో దాన్ని మించేలా 'పుష్ప- ది రూల్' ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ప్రకటించిన 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో 'పుష్ప' మూవీ సత్తా చాటింది. ఇందులో అద్భుత నటన కనబర్చిన అల్లు అర్జున్, ఏకంగా జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు దక్కించుకున్నారు. ఏ తెలుగు హీరోకు సాధ్యం కాని ఘనతను సాధించారు. ఈ మూవీకి చక్కటి మ్యూజిక్ అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో 'పుష్ప2'పై కనీవినీ ఎరుగని రీతిలో అంచనాలు నెలకొన్నాయిఇక తాజాగా 'పుష్ప- ది రూల్' సినిమా విడుదల తేదీపై మేకర్స్ ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది(2024) మార్చి 22న రిలీజ్ డేట్ ఫిక్స్ చేసినట్లు టాక్ నడుస్తోంది. 'పుష్ప' సినిమాతో పోల్చితే 'పుష్ప2' కనీవినీ ఎరుగని రీతిలో సక్సెస్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే 75 శాతం కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. సినిమాకు సంబంధించి కీలక సన్నివేశాలు ఇప్పటికే షూట్ చేశారట. చాలా వరకు వైజాగ్ లో ఈ సినిమాను షూట్ చేశారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా ఈ సినిమా షూటింగ్ పూర్తిచేసి త్వరలోనే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా ప్రారంభించాలని మేకర్ సన్నాహాలు చేస్తున్నారు. నిజానికి ఈ ఏడాది చివర్లోనే సినిమాను విడుదల చేయాలని అనుకున్నారు. కానీ, సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న నేపథ్యంలో జాగ్రత్తగా తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో షూటింగ్ ఆలస్యం అవుతుందట. దీంతో వచ్చే ఏడాది ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ సుమారు రూ.400 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు. బన్నీ సరసన రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తుండగా.. అనసూయ, సునీల్ లతో పాటూ సీనియర్ నటుడు జగపతిబాబు మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. 'పుష్ప' పార్ట్ 1 కి వరల్డ్ వైడ్ గా భారీ రెస్పాన్స్ రావడంతో మేకర్స్ 'పుష్ప 2'ను ఇండియా వ్యాప్తంగానే కాకుండా చైనా, జపాన్, రష్యా వంటి ఇతర దేశాల్లోనూ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.



# 'హలో బేబీ' చిత్రం ప్రారంభోత్సవం



ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ పతాకంపై కాండ్రేగుల ఆదినారాయణ నిర్మిస్తున్న ప్రొడక్షన్ నంబర్.7 చిత్రం "హలో బేబీ". ఈ చిత్రం ప్రారంభోత్సవం ప్రముఖ దర్శకుడు యాదకుమార్ క్లాప్ తో ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. రాంగోపాల్ రత్నం దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో అరోరాశ్రీ హీరోయిన్ గా ప్రముఖ పాత్రలో నటిస్తుంది. ఈ సందర్భంగా నిర్మాత కాండ్రేగుల.." ఆదినారాయణ మాట్లాడుతూ ఇప్పటికి ఆరు చిత్రాలు నిర్మించాను. డిస్ట్రిబ్యూటర్ గా అనేక చిత్రాలను రిలీజ్ చేసాను. ఇది నా బ్యానర్ లో ఏడవ సినిమా. దర్శకుడిగా రాంగోపాల్ రత్నంను వెండితెరకు పరిచయం చేస్తున్నాను. ఈ చిత్రం కథ ఇప్పటి వరకు ఇండియన్ హిస్టరీలో రాలేదు. ఇలాంటి ఒక కథ చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది.

కెమెరామెన్ గా రమణ, మ్యూజిక్ డైరెక్టర్ గా నితిన్, ఎడిటర్ గా సాయిరాం తాటిపల్లి తదితర టాలెంటెడ్ టెక్నీషియన్స్ మా చిత్రానికి పనిచేస్తున్నారు" అన్నారు.

దర్శకుడు రాంగోపాల్ రత్నం మాట్లాడుతూ.." ఇదొక హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రం. ఈ సినిమాలో నటిస్తున్న హీరోయిన్ అరోరాశ్రీ కి మంచి పేరు వస్తుంది, ఇలాంటి మంచి కథతో చలనచిత్ర పరిశ్రమలో అడుగుపెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఈ కథ వినగానే కచ్చితంగా చేయాలి అనే సంకల్పంతో ఈ సినిమాను కసితో చేస్తున్నాను" అన్నారు.

హీరోయిన్ ఆరోరా శ్రీ మాట్లాడుతూ.." ఇలాంటి ఛాలెంజింగ్ క్యారెక్టర్ తో ముందుకు వెళ్లడం చాలా ఆనందంగా ఉంది. ఇది విభిన్నమైనటువంటి కథ. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలు కృతజ్ఞతలు" అన్నారు.

# ఓటు తప్పకుండా ప్రేక్షకులని అలరిస్తుంది



**టీజర్ లాంచ్ ఈవెంట్ లో చిత్ర యూనిట్**

హృతిక్ శౌర్య హీరోగా పరిచయం అవుతున్నచిత్రం 'ఓటు'. 'చాలా విలువైనది' అనేది ట్యాగ్ లైన్. ఫ్లిక్ నైన్ స్టూడియోస్ నిర్మాణంలో రవి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ ఈ సినిమా టీజర్ ని విడుదల చేశారు.

'మనదేశంలో కుల మత ప్రాంతీయ అభిప్రాయబేధాలు లేకుండా జరుపుకునే ఏకైక పండగ.. ఎన్నికల పండగ' అనే డైలాగ్ తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. టీజర్ లో పొలిటికల్ ఎలిమెంట్స్ తో పాటు ఫ్యామిలీ, లవ్ ఎమోషన్స్ కూడా అలరించాయి. "మందుకు నోటుకు ఓటు అమ్మకోవడం కరెక్ట్ కాదు కదా ? ఓటు అనేది హక్కు కాదు మన బాధ్యత' లాంటి డైలాగులు ఆలోచింపచేసేలా వున్నాయి. హృతిక్ శౌర్య టీజర్ లో ప్రామిసింగ్ స్క్రీన్ ప్రజన్స్ తో ఆకట్టుకున్నారు. అనుభవం వున్న నటుడిలా తన పాత్రలో ఒదిగిపోయారు. హృతిక్ శౌర్య, తన్వి నేగి కెమిస్ట్రీ కూడా బ్యూటీఫుల్ గా వుంది. గోపరాజు రమణ కీలక పాత్రలో కనిపించారు. నేపథ్య సంగీతం, కెమరాపనితనం ఆకట్టుకున్నాయి. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న ఈ టీజర్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది.

టీజర్ లాంచ్ ఈవెంట్ లో ఆర్పీ పట్నాయిక్ మాట్లాడుతూ.. వరుణ్ తేజ్ తర్వాత అంత పెద్ద హైట్ వున్న హీరో ఇంకెవరూ రారేమో అనుకున్నప్పుడు హృతిక్ శౌర్య వచ్చారు( నవ్వుతూ). తన ఎత్తుకు తగ్గట్టు హైట్స్ కి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమా ద్వారా సమాజానికి ఇచ్చే సందేశం ఏమిటో టైటిల్ లోనే తెలుస్తుంది. ఓటుకు డబ్బులు అడుక్కునే స్థాయికి దిగజారిపోయే పరిస్థితి వున్న సమాజానికి వెన్నుతట్టి లేపాల్సిన అవసరం వుంది. అందుకు ఇలాంటి సినిమాలు రావాలి. ఇలాంటి సినిమాని నిర్మించిన చిత్ర బృందానికి అభినందనలు. పాటలు చక్కగా వున్నాయి. సిరిమల్లె పువ్వు పాట తో శ్రీదేవి గారికి ఎంతపేరు వచ్చిందో ఈ సినిమాలో అలాంటి పాటలో నటించిన తన్వి కూడా అలాంటి పేరురావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా మీా అందరికీ నచ్చాలని, సినిమాని సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను.

హృతిక్ శౌర్య మాట్లాడుతూ.. టీజర్ ని లాంచ్ చేసిన ఆర్పీ పట్నాయిక్ గారికి కృతజ్ఞతలు. దర్శకుడు రవి గారు నాపై ఎంతో నమ్మకం పెట్టారు. ఆయనకి కృతజ్ఞతలు.చాలా ముఖ్యమైన కథ ఇది. గోపరాజు రమణగారు ఈ సినిమాలో కీలక పాత్ర చేయడం మాకు ఎంతో బలాన్ని ఇచ్చింది. తన్వి చాలా బ్యూటీఫుల్ గా నటించారు. టీం అందరికీ థాంక్స్.' తెలిపారు

తన్వి మాట్లాడుతూ.. దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. హృతిక్ శౌర్య వండర్ ఫుల్ కోస్టార్. చాలా ముఖ్యమైన కథ ఇది. సినిమా చక్కగా వచ్చింది. ప్రేక్షకులంతా ఆదరిస్తారని కోరుకుంటున్నాను.

గోపరాజు రమణ మాట్లాడుతూ.. ఓటు ప్రాముఖ్యత జోడిస్తూ కుటుంబకథా చిత్రంగా ఈ సినిమాని మలిచి దర్శక నిర్మాతలకు అభినందనలు. ఇందులో నేను కీలక పాత్రలో నటించాను. హృతిక్ శౌర్యమ హీరోయిన్ తన్వి కొత్తవారైనప్పటి చాలా అనుభవం వున్న నటుల్లా బాగా నటించారు. సినిమా చాలా బావొచ్చింది. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఇందులో వున్నాయి. ఖచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నాను. ఈ ఈవెంట్ లో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950